

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 273 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 9 ఫిబ్రవరి 2026 | వెల : 4/-




# బీజేపీ, బీఆర్ఎస్ రెండూ బొమ్మ-బొరుసులే

## ఉన్న జిల్లాలను తొలగించేది లేదు

## కొత్త జిల్లాలను ఏర్పాటు చేసేది లేదు

- పురపాలిక ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లాలో సీఎం పర్యటన
- బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామంటూ హామీ
- సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేయదు
- సింగరేణి కార్మికుల వల్లే ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది
- విపక్షాలపై తీవ్ర విమర్శలు చేసిన సీఎం

భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లాను కాంగ్రెస్ రద్దు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న సీఎం రేవంత్‌రెడ్డి ఉన్న జిల్లాలను తొలగించేది లేదని, కొత్త జిల్లాలను ఏర్పాటు చేసేది లేదని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. దీనిలో భాగంగా జిల్లాలోని గుణపురం మండలం చెల్పూర్ పరిధిలో బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన తనకు లేదని స్పష్టం చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేయాలంతే ప్రజలతో చర్చించే చేస్తామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదు, ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. ఈ విషయంపై కొందరికి విషం చిమ్మడమే పని అని విపక్షాలను విమర్శించారు. మెడికల్ బోర్డు విషయంలో విషం చిమ్మితే ఊరుకునేది లేదని ఉద్ఘాటించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజాప్రభుత్వం అధికారంలో ఉందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేయదని వెల్లడించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజాప్రభుత్వం అధికారంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్మికులకు - మిగతా3లో



# రోదసిలోనూ గూఢచర్యం

- భారత్‌కు ఇప్పుడు ఈ సత్తా కూడా ఉంది!
- అంతరిక్షంలో నిఘా సామర్థ్యం సాధించిన భారత్
- అహ్మదాబాద్‌కు చెందిన ప్రైవేట్ సంస్థ ఆజిస్టా అరుదైన ఘనత
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఫొటో తీసిన స్వదేశీ ఉపగ్రహం
- జాతీయ భద్రత, ఉపగ్రహాల రక్షణలో ఇది కీలక ముందడుగు
- భవిష్యత్తులో బాలిస్టిక్ క్షిపణుల ట్రాకింగ్ కూడా సాధ్యం



# మార్చి 31కల్లా నక్సలిజం అంతం

- స్పష్టం చేసిన హోంమంత్రి అమిత్ షా
- వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి
- కొన్నేళ్లుగా నక్సల్స్ కార్యకలాపాలు బలహీనంగా మారాయి
- ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వ అధికారులు, భద్రతా దళాలతో ఈ సమావేశం జరిగింది

# నకిలీ వైద్యులపై వేటు!

- డాక్టర్లంతా అక్కడ నమోదు చేయాల్సిందే
- శంకర్‌దాదా ఎంబీబీఎస్‌లకు ఇక క్రొకోడైల్ ఫెస్టివలే!
- రాష్ట్రంలో నకిలీ వైద్యుల ఆటకట్టించేందుకు సిద్ధమైన వైద్యశాఖ
- తప్పనిసరిగా టీఎంసీలో నమోదు చేయాల్సిందేనని ఆదేశం
- లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టీకరణ




హైదరాబాద్

జ్వరం, జలుబు, కాళ్ల నొప్పులు ఇలా అనారోగ్య సమస్య ఏదైనా ప్రజలు ముందుగా వెళ్లేది స్థానికంగా ఉన్న క్లినిక్‌లకే. తమ రోగాలను నయం చేస్తారనే ఓ నమ్మకంతో ప్రజలు వైద్యుడి వద్దకు చికిత్స కోసమని వెళ్లి, వాళ్లు అడిగినంత సమర్పించుకుంటుంటారు. అయితే అదే ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారింది. వైద్యం చేస్తున్నది నకిలీ డాక్టరా, నిజమైన వైద్యుడా అనేది ప్రజలు తెలుసుకోలేక పోతున్నారు. దీంతో వారి వద్దే వైద్య చికిత్స పొందాల్సి వస్తోంది. ఇలాంటి శంకర్‌దాదా ఎంబీబీఎస్‌ల ఆట కట్టించేందుకు తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ సిద్ధమైంది. హైదరాబాద్ నగరంలోని అన్ని ప్రైవేటు ఆస్పత్రులు, నర్సింగ్ హోంలలో పని చేస్తున్న ప్రతి వైద్యుడు తప్పనిసరిగా తెలంగాణ మెడికల్ కౌన్సిల్ - మిగతా3లో

## మలేసియాలో త్వరలో యూపీఐ సేవలు..

# భారతీయులకు మేలు..

- మలేసియాలో రాబోయే యూపీఐ సేవలు వీపీఏ (వర్చువల్ పేమెంట్ అడ్రస్), లేదా క్యూఆర్ కోడ్, లేదా మొబైల్ నెంబర్ ద్వారా అందుబాటులోకి వస్తాయి
- బ్యాంక్ అకౌంట్లతో పని లేకుండా ఈ సేవల్ని వినియోగించుకోవచ్చు
- టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ద్వారా ఈ సేవలకు భద్రత ఉంటుంది



## బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత..

# కనుమరుగవుతున్న మహిళా నేతలు!

- దశాబ్దాల పాటు ఇద్దరు మహిళలు పాలించిన బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత
- రానున్న ఎన్నికల్లో మహిళా అభ్యర్థుల సంఖ్య దారుణంగా పడిపోతున్న వైనం
- మతవాద శక్తుల నుంచి బెదిరింపులే ఇందుకు కారణమన్న వాదనలు
- షేక్ హసీనా ప్రవాసంలో ఉండగా, ఖలీదా జియా ఇటీవలే మరణం



## బుడ్డ బిల్డింగ్‌లో మంటలు ఆర్పేందుకు


# మూడు గంటలు పట్టిందా

- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదంపై కేటీఆర్
- మేమంతా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉండగా రేవంత్ రెడ్డి ఈ కుట్ర చేశారు
- ఓటుకు నోటు కేసు విచారణ న్యాయస్థానంలో తుది దశకు వచ్చింది
- చివరి దశలో ఆధారాలు మాయం చేయడానికి పన్నిన కుట్ర అని అనుమానం



హైదరాబాద్

ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డినే ల్యాబ్‌ను తగులబెట్టించాడని ప్రజలంతా భావిస్తున్నారని తెలిపారు. ఆధారాలు నాశనం చేసి కేసు నుంచి బయటపడాలని రేవంత్ రెడ్డి స్వయంగా కుట్ర పన్ని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ఆధారాలు లేపేసిండని విమర్శించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో - మిగతా3లో



# క్లైమాక్స్‌కు పురపోరు

హైదరాబాద్

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం క్లైమాక్స్‌కు చేరుకుంది. సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ఎన్నికల ప్రచార హోరు ముగియనుంది. రెండు వారాలుగా ప్రధాన పార్టీల ప్రచారపర్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. సాయంత్రంతో ప్రచారానికి తెరపడుతుండటంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆఖరి ప్రయత్నాల్లో మునిగిపోయారు. ప్రచారానికి కొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో అన్ని పార్టీల అగ్రనేతలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. 5 నుంచి 6 మున్సిపాలిటీలను చుట్టేస్తూ సుడిగాలి ప్రచారంతో ఓటర్లను ఆకర్షించే - మిగతా3లో

- వీధుల్లో హోరెత్తిస్తున్న నేతలు..
- మరి కొన్ని గంటల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడనుంది
- దీంతో అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి
- ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అటు అధికార కాంగ్రెస్, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు అమీతుమీ తేల్చుకుంటున్నాయి
- సీఎం రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు..
- కేటీఆర్, హరీష్ రావు వ్యూహ ప్రతివ్యూహాలు..
- బీజేపి అగ్రనేతల దూకుడుతో వీధులన్నీ హోరెత్తుతున్నాయి

# మల్లీకార్జున,బీరప్పస్వాముల ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి





**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**మణికొండ,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** శ్రీమల్లికార్జున, బీరప్పస్వాముల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,లు అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడలో శ్రీ మల్లికార్జునస్వామి బీరప్ప స్వామీ కళ్యాణ మహోత్సవానికి మాజీ పార్లమెంట్ సభ్యులు,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మహోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వామి కరుణ కటాక్షాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు వివరించారు.తన నియోజకవర్గంలోని ప్రజలు ఎల్లపుడు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.

# అధికారంలో ఉన్నాం..అభివృధ్ధి చేస్తాం





**పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ**

**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి8(సూర్యరేఖ)** అధికారంలో ఉన్నాం,అభివృధ్ధి చేస్తామని, క్యాతనపల్లి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేయాలని మున్సిపాలిటీ ఎన్నికల టీపిసిసి ఇంచార్జీ,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణా కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 3,4,7,8,9,17,18 వార్డుల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థులు నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్లుగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అభ్యర్థులకు సమస్యలను పరిష్కరించే సమర్థత,నిబద్ధత ఉన్నాయని,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోటీ చేస్తున్నారని చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి కౌన్సిలర్ లుగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వంగా చక్కటి పరిపాలన అందిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు.కౌన్సిలర్ లుగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి వార్డు అన్ని విధాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తూ ప్రజా సేవకుల్లా పని చేస్తారని హామీ ఇచ్చారు.ప్రతీ కాలనీలో ప్రగతి కాంతులు నింపుతారని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తారని,అర్హులైన వృద్ధులు వితంతు దివ్యాంగులకు పెన్షన్ లు మంజూరుకు కృషి చేస్తానన్నారు.అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేయడంతో పాటు ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటారన్నారు. గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించి పట్టణంలోనే ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతారని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ గత దశాబ్ద కాలంగా అధికారంలో ఉండి అవినీతి, అక్రమాలకు పాల్పడిందని ఇసుక దందా, అక్రమ రాజకీయాలు చేసిందని మండిపడ్డారు.గత రెండు సం:గా ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనను చూస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ అధికారంకోసం కాకుండా ప్రజలకు సేవ చేయడానికే పని చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో 7వ వార్డులో పోలం సత్యనారాయణ,17వ వార్డులో చందనగిరి లావణ్యశ్రీనివాస్,9 వార్డులో భీమా మల్లేష్,3వ వార్డులో మంతెన మల్లమ్మ,4వ వార్డులో రామగిరి శ్రీనివాస్,8వ వార్డులో కుర్సింగె వెంకటేశ్వర్లు, 18వ వార్డులో పల్లె శ్రీదేవి,లను భారీ మెజారిటీతో గెలిపించి క్యాతన్ పల్లి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు రఘునాథరెడ్డి,బరిలో నిలిచిన అభ్యర్థులు వారి మద్దతుదారులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

# డబ్బుల్లేక గుడిలో నివాసం పెద్ద బిజినెస్‌మ్యాన్‌గా ఎదిగిన వీధి వ్యాపారి



పట్టుదల, కష్టపడి పనిచేసే మనస్తత్వం, దృఢమైన సంకల్పం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు. చిన్న స్థాయి వ్యక్తులైనా తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు. ఇదే విషయాన్ని రుజువు చేశారు గుజరాత్‌కు చెందిన హర్షద్‌భాయ్ బరోత్ అనే వ్యక్తి. ఉగాండాలో వీధి వ్యాపారిగా జీవితాన్ని ప్రారంభించిన హర్షద్‌భాయ్, ప్రస్తుతం అదే దేశంలో పెద్ద బిజినెస్‌మ్యాన్‌గా ఎదిగారు. ఈ క్రమంలో ఉగాండా అత్యున్నత పురస్కారాన్ని పొందారు.

**40 క్రితం ఉగాండాకు వలస**

గుజరాత్ మెహసానా జిల్లాలోని విస్నగర్‌కు చెందిన హర్షద్ భాయ్ సుమారు నాలుగు దశాబ్దాల క్రితం ఉగాండాకు వలస వెళ్లారు. అయితే చేతిలో ఎక్కువ డబ్బులు లేకపోవడంతో వీధి వ్యాపారిగా తన జీవితాన్ని ప్రారంభించారు. ఒక గుడిలో నివసిస్తూ పొట్టకూటి కోసం వ్యాపారాన్ని కొనసాగించారు. అలా కష్టాలను ఎదుర్కొంటూ చిన్న చిన్న వస్తువులు అమ్ముతూ జీవనం సాగించారు. ఆ తర్వాత రియల్ ఎస్టేట్ రంగంలోకి అడుగుపెట్టారు. 'తిరుపతి హర్ష్' పేరిట ఓ కంపెనీని పెట్టారు. క్రమంగా తన కష్టం, తెలివితేటలతో వ్యాపారంలో మంచి స్థాయికి చేరుకున్నారు.

**2000 మందికి ఉపాధి**

రియల్ ఎస్టేట్ రంగంలో ప్రముఖుడిగా ఎదిగారు హర్షద్‌భాయ్. ఉగాండాలో అనేక ప్రధాన పారిశ్రామిక, వాణిజ్య, నివాస ప్రాజెక్టుల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. అలాగే వేలాది మంది ఉగాండా పౌరులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించారు. ఇప్పుడు ఆయన ఆధ్వర్యంలో పనులు అవుతున్న వివిధ ప్రాజెక్టులలో 2,000 మందికి పైగా స్థానిక ఉగాండా వాసులు ఉపాధి పొందుతున్నారు. అందుకే హర్షద్‌భాయ్‌ను ఉగాండా ప్రభుత్వం, అక్కడి ప్రజలు ఎంతో గౌరవిస్తారు.

**ఉగాండా అత్యున్నత పురస్కారం ప్రదానం**

తమ దేశ అభివృద్ధికి హర్షద్‌భాయ్ చేసిన కృషిని, ఆయన పెట్టిన కోట్లాది రూపాయల పెట్టుబడులను గుర్తించిన ఉగాండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో హర్షద్‌భాయ్‌కు 'ది డిస్టింగ్విష్డ్ ఆర్డర్ ఆఫ్ ది క్రెస్టెడ్ క్రేన్ (గ్రాండ్ ఆఫీసర్)' అనే ఉగాండా అత్యున్నత పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఈ అవార్డును హర్షద్‌భాయ్‌కి ఉగాండా అధ్యక్షుడు యోవేరి కే ముసెవెని ప్రదానం చేశారు.

'ది డిస్టింగ్విష్డ్ ఆర్డర్ ఆఫ్ ది క్రెస్టెడ్ క్రేన్ (గ్రాండ్ ఆఫీసర్)' అవార్డును భారతదేశంలోని పద్మ విభూషణ్ లేదా పద్మశ్రీ పురస్కారానికి సమానమైనదిగా పరిగణిస్తారు. భారతీయుడైన హర్షద్‌భాయ్ ఈ పురస్కారాన్ని అందుకోవడంతో గుజరాత్, మోహసానా జిల్లా వాసులు గర్వపడుతున్నారు. విదేశీ గడ్డపై హర్షద్‌భాయ్ చేసి కృషికి లభించిన గుర్తింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే చిన్నస్థాయి నుంచి పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన హర్షద్‌భాయ్ జీవితం దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

**'పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో ఆయనది బలమైన ముద్ర'**

ఉగాండా అత్యున్నత పురస్కారం హర్షద్‌భాయ్‌కు లభించడంపై ఆయన బంధువు భరత్‌భాయ్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఈటీవీ భారత్‌తో పలు విషయాలను పంచుకున్నారు. "ఒక భారతీయుడికి (ఒక గుజరాతీకి) విదేశీ గడ్డపై ఈ గౌరవం లభించడం గర్వకారణం. గుడిలో నివసిస్తూ వీధి వ్యాపారిగా జీవితాన్ని ప్రారంభించారు హర్షద్‌భాయ్. ఇప్పుడు ఉగాండాలోని ప్రధాన పారిశ్రామిక, వాణిజ్య రంగాలలో బలమైన ముద్ర వేశారు." అని భరత్‌భాయ్ రావు పేర్కొన్నారు.

**జనాభాపరంగా తక్కువే- కానీ ఆర్థికంగా బలవంతులు**

ఉగాండాలో నివసిస్తున్న భారతీయులు సంఖ్య తక్కువే. అ దేశ జనాభాలో 0.1 శాతం కంటే తక్కువ మంది ఇండియన్స్ ఉగాండాలో ఉన్నారు. ఈ ఆఫ్రికన్ దేశంలో 30,000 మందికి పైగా భారత సంతతికి చెందినవారు, ప్రవాస భారతీయులు నివసిస్తున్నట్లు అంచనా. వీరిలో అధిక శాతం మంది పశ్చిమ భారత రాష్ట్రమైన గుజరాత్‌కు చెందినవారే. అయితే భారతీయులు అక్కడ పన్ను చెల్లింపుదారులుగా, వ్యాపారులుగా, తయారీదారులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదిగారు. ఉగాండా ఆర్థిక వ్యవస్థకు అపారమైన తోడ్పాటును అందిస్తున్నారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా పి.వెంకటప్పను,కొడంగల్ అసెంబ్లీ ఇంచార్జీగా బి.అనంతయ్యల నియామకం



**దామరగిద్ద,ఫిబ్రవరి08(సూర్యరేఖ) :**మండల కేంద్రంలోని సంజీవ రాయ గుడి దగ్గర నారాయణపేట అసెంబ్లీ ఇంచార్జ్ గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో అన్ని జిల్లాల వారిగా సెక్షన్ 6(1) ప్రకారంగా దరఖాస్తు వేసిన స్పందించకుండా దరఖాస్తుదారుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.అలాగే మొదటి అప్పిల్ వేసిన కూడా కనీసం రెస్పాన్స్ ఇవ్వట్లేదన్నారు.అడిగిన అంశాలలో సెక్షన్ 4(1)(బి) సంబంధించిన సమాచారం కూడా ఇవ్వట్లేదు అన్నారు.అలాగే రాష్ట్ర కార్యదర్శిగా పి.వెంకటప్పను,కొడంగల్ అసెంబ్లీ ఇంచార్జీగా బి.అనంతయ్యలను నియమించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జీ ఎడ్ల కుర్మయ్య,జిల్లా కార్యదర్శి గజలప్ప,మాణిక్యాల రమేష్, దామరగిద్ద మండల అధ్యక్షుడు బ్రహ్మయ్య,మద్దూర్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి మురళి,మండల ఉపాధ్యక్షులు రవినాయక్, నర్సింలు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలుగుబంటి వేషధారణతో తీరిన కోతుల బెడద..

**గ్రామ సర్పంచ్ మధు వినూత్న ఆలోచన**



**మందమర్రి,ఫిబ్రవరి08 (సూర్యరేఖ)** పొన్నారం గ్రామంలో కోతుల బెడదను నివారించేందుకు గ్రామ సర్పంచ్ పొన్నం మధు వినూత్న ఆలోచన అబ్బురపరిచింది.ఎలుగుబంటి వేషధారణతో గ్రామంలో కోతుల బెడదకు దారి చూపి పలు గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు.కోతుల సమస్య అధికం కావడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థుల విన్నపం మేరకు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్ వేల్పుల శ్రీనివాస్,తో ఎలుగుబంటి వేషధారణ ధరించడంతో గ్రామంలోని కోతులన్ని పారి పోయాయి. సర్పంచ్ ఆలోచనతో కోతుల బెడదకు విముక్తి కలిగించిన సర్పంచ్ మధును గ్రామస్థులు అభినందనలతో ముంచెత్తారు.

## బస్సు ఢీకొని వ్యక్తి మృతి




**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి08(సూర్యరేఖ):** రంగారెడ్డి జిల్లా యాచారం మండలం యాచారంలో దేవరకొండ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు.ఈ సంఘటన ఆదివారం ఉదయం 11 సమయంలో హైదరాబాద్ నుంచి దేవరకొండకు బయలుదేరిన టీఎస్09జడ్8031 నెంబర్ గల బస్సు యాచారంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ముందు బైకును ఢీకొట్టడం జరిగింది.బైక్ పై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది.మృతి చెందిన వ్యక్తి వెంకటేశ్వర తండాకి చెందిన హరి అని స్థానికులు గుర్తించారు.



**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి08(సూర్యరేఖ):**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండల్,నక్కర్త మేడిపల్లి గ్రామ ప్రముఖ ఒగ్గు పూజారి ఉత్తమ మహిళా అవార్డు గ్రహీత,దివంగత జమ్మ మల్లారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అంతేకాకుండా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ అందజేశారు.

# లేబర్ కోడ్స్-కార్మికుల మెడకు ఉరితాళ్ళు





కార్మికోద్యమానికి ముక్కుతాడు వేయడానికి లేబర్ కోడ్స్.. రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు విమర్శ

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** లేబర్ కోడ్స్-కార్మికుల మెడకు ఉరితాళ్ళు అని కార్మికోద్యమానికి ముక్కుతాడు వేయడానికి లేబర్ కోడ్స్ అని రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు విమర్శించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం హసన్ నగర్ పరిధిలోని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి క చట్టాలు,స్వతంత్ర భారతావనిలో వచ్చిన కార్మిక చట్టాలన్నీ ఆ పోరాట ఫలితాలే ప్రభుత్వాల బిక్ష కాదని మండిపడ్డారు. మోడీ గుజరాత్ నుండి ఢిల్లీకి దిగుమతి చేసుకొని ప్రధాని పీఠంపై ప్రతిష్టతుడైనాడని,ఆయన కొద్దిమందికి అమృత భాండం చిలుకరిస్తూనే,కోట్లాదిమంది కష్టజీవులకు డ్రిప్ ఇరిగేషన్ (తుంపర సేద్యం) ద్వారా విషాన్ని విరజిమ్ముతున్నాడని విమర్శించారు. ఈ విషయాన్ని మింగి చావడం కంటే తిరగబడడమే మన ముందున్న కర్తవ్యం అని కార్మికులకు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా ఏఐటీయుసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ. లేబర్ కోడ్ల ప్రధాన ఉద్దేశం దేశంలో కార్మిక ఉద్యమాన్ని దెబ్బతీయడం ద్వారా పెట్టుబడితికి దాని దోపిడీకి అటంకాలు లేకుండా చేయడం సులభతర వ్యాపారం పేరిట కార్మిక జన సమూహాన్ని కట్టు బానిసలుగా మార్చుకోవాలని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అని అన్నారు.రాష్ట్రంలోనే మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలన్నారు. పర్మినెంట్ చేసేవరకు కనీస వేతనం కాంగ్రెస్ ప్రభుత్వం 26వేల రూపాయలు అమలు చేయాలని అన్నారు.అన్ని రంగాల్లో పనిచేసే కార్మికుల సమస్యల మీద ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను అరంఘర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ నాయకులు మహ్మద్ షఫీ వెంకటేష్ శేఖర్,వై విజయ్ కుమార్,సిహెచ్ రవి ఎన్ కృష్ణ,సిహెచ్ నరసింహ టి బుచ్చయ్య,జే పద్మమ్మ సత్యమ్మ శకుంతల సుశీల అనిత రాములమ్మ రేణుక యాదమ్మ భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఝూఠా మాటల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి.. జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్



**జగిత్యాల :** ఆరు గ్యారంటీలంటూ ఝూఠా మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ ఓటర్లకు పిలపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల పట్టణంలోని ఆరో వార్డులో అభ్యర్థి నీలి ప్రతాప్ కు మద్దతుగా ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హయాంలో జగిత్యాల పట్టణం 60 సంవత్సరాలలో కాని అభివృద్ధి కేవలం పది సంవత్సరాలలో మాత్రమే జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినా ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని, అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420 హామీలంటూ ఝూటా మాటలు చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పాలంటే మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి జగిత్యాల మున్సిపల్ పై గులాబీ జెండా ఎగరవేయాలని కోరారు.

## పిఎఫ్‌సి చేతికి ఆర్ఇసి..

దేశీయ విద్యుత్ రంగ ఫైనాన్సింగ్ రంగంలో భారీ విలీనం చోటు చేసుకుంది. ప్రభుత్వ రంగ దిగ్గజం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఇసి)లో ప్రభుత్వానికి ఉన్న 52.63 శాతం వాటాను పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఆర్ఎఫ్‌సి) కొనుగోలు చేసింది. దీనితో ఆర్ఇసి ఇప్పుడు పిఎఫ్‌సికి అనుబంధ సంస్థగా మారింది. శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో ఈ కొనుగోలుకు ఆమోదం తెలపడమే కాకుండా, భవిష్యత్తులో ఈ రెండు సంస్థల పూర్తిస్థాయి విలీనానికి కూడా సూత్రప్రాయంగా అంగీకారం లభించింది. రెండు సంస్థల విలీనం ద్వారా రుణ పంపిణీ సామర్థ్యం పెరిగి, గ్రీన్ హైడ్రోజన్, ఇవి బ్యాటరీ స్టోరేజ్, మెట్రో రైలు వంటి భారీ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం మరింత సులభతరం కానుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నిర్ణయంతో కేంద్రానికి భారీ ఆదాయం సమకూరనుంది. ఇది ఒక రకంగా పెట్టుబడుల ఉపసంహరణే కావడం గమనార్హం. మరోవైపు దీనిపై ఇరు సంస్థల ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విలీనం ద్వారా విద్యుత్ ఫైనాన్స్ రంగంలో పోటితత్వం లోపించే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. ఉద్యోగాలు తగ్గుతాయని హెచ్చరిస్తున్నారు.

## యూపీఐ కొత్త రూల్స్.. ఈ నెల నుంచే అమలు.. 10 సెకండ్లలోనే పేమెంట్

యూపీఐ సేవల్ని మరింత ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ వస్తోంది. ఈ నెలలో కూడా కొన్ని మార్పులు తీసుకొచ్చింది. ఇప్పటికే కొన్ని సేవలు అందుబాటులోకి రాగా.. మరికొన్ని సేవలు ప్రారంభమవుతాయి. వెరిఫికేషన్ ప్రమాణాలు పెంచుతూ, వినియోగదారులకు మరింత ఉపయోగపడేలా, మరింత పారదర్శకంగా ఈ మార్పులు ఉంటాయి. ఇకపై లావాదేవీలు త్వరగా, సురక్షితంగా పూర్తవుతాయి. కొత్త రూల్ ప్రకారం యూపీఐ లావాదేవీ జరిపినప్పుడు ఏపీఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్) వేగంగా స్పందించాలి.అంటే ఒక ట్రాన్సాక్షన్ 10 సెకండ్లలో పూర్తవ్వాలి. ఇంతకుముందు ఈ సమయం 30 సెకండ్లు ఉండేది.

## రాయికల్ మున్సిపల్ 7 వార్డులో ఎలిగేటి లతికా అనిల్ కుమార్ బిఆర్ఎస్ అభ్యర్థి ముమ్మర ప్రచారం



**జగిత్యాల,ఫిబ్రవరి08(సూర్యరేఖ) :** జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ 7,వార్డు కౌన్సిలర్ గా బీఆర్ఎస్ పార్టీ కార్ గుర్తుతో పోటీ చేస్తున్నానని మాజీ కౌన్సిలర్ ఎలిగేటి లతిక అనిల్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ..తాను రాయికల్ కు బస్సు సౌకర్యాన్ని కల్పిస్తానని అన్నారు.అలాగే కేశవనాత ఆలయం అభివృద్ధి పనులు ఎన్నో చేశానని రూ.ఒక కోటితో కేశవనత ఆలయంలో ఫంక్షన్ హాల్,అలాగే చెరువు కట్టపై రూ.కోటితో పెద్ద చెరువును మరమ్మత్తులు చేయించానని,బతుకమ్మ పండుగ తంతేలు నిర్మించి చెరువు కట్టపై వెడల్పు దారి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదికాక వార్డులో 80 శాతం సిమెంట్ రోడ్లు నిర్మించడం జరిగిందని,మెర్క్యూరీ లైట్స్ అలాగే పోచమ్మ గుడి ప్రారంభోత్సవానికి దగ్గరుండి పూజ జరిపించామని అన్ని వార్డుల కన్నా ఎక్కువ ఏడో వార్డుకు ఎక్కువ నిధులు తెచ్చానని మాజీ కౌన్సిలర్ లతీక అన్నారు.రాయికల్ ప్రజలకు తాను అన్ని విధాల సహకరిస్తానని తనను ఆశీర్వదించాలని కోరారు. 7 వ వార్డు గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు బిఆర్ఎస్ నాయకులు విద్యావేత్తలు రాజకీయ నాయకులు తనపై పెట్టే నమ్మకాన్ని పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

## నార్సింగిలో స్మార్ట్ బైస్కిల్ వద్ద సైక్లో టెన్ సాక్ష్యం కార్యక్రమం





**నార్సింగి,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**పర్యావరణ సంరక్షణలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత తీసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం పరిధిలోని నార్సింగి స్మార్ట్ బైసికిల్ పాయింట్ వద్ద,జాతీయ స్థాయి ఇంధన పొదుపు మరియు ప్రజా అవగాహన కార్యక్రమమైన సాక్షమ్‌సన్‌రక్షణ క్షమత మహోత్సవ్,లో భాగంగా ఆదివారం గెయిల్ (గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్) ఆధ్వర్యంలో సాక్షమ్ సైక్లోథాన్ 2026 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 5 కిలోమీటర్ల మేర సైకిల్ ర్యాలీ నిర్వహించి,ఇంధన పొదుపు,స్వచ్ఛమైన రవాణా విధానాలు మరియు ఆరోగ్యకర జీవనశైలిపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వక్తలు గాలి, నీరు,అగ్ని,వాతావరణం వంటి సహజ వనరుల సంరక్షణతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. ఇంధనాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి ప్రజారోగ్యాన్ని కాపాడటంతో పాటు దేశ ఇంధన భద్రతకు కూడా తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరములాగే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమంలో దాదాపుగా పది కిలోమీటర్ల పైగా సైకిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెయిల్‌కు చెందిన ఎస్.ఎం.బాషా (జనరల్ మేనేజర్) యోగేష్ గౌతమ్ (డెప్యూటీ జనరల్ మేనేజర్),రేణు (చీఫ్ మేనేజర్), ముక్కంటి (చీఫ్ మేనేజర్) నార్సింగి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు,అలాగే ఎన్టీఎస్‌సీ కు చెందిన రాజీవనాథ్ (డెప్యూటీ జనరల్ మేనేజర్) స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక శివాలయంలో లడ్డులతో మహాభిషేకం

**వీణవంక :** వీణవంక మండల కేంద్రంలోని అతిపురాతన శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామి వారికి లడ్డులతో మహాభిషేక కార్యక్రమాన్ని ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. అర్చకులు సుబ్రమణ్యంశర్మ మంత్రాల మధ్య స్వామి వారికి అభిషేకాన్ని చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్, ఉపసర్పంచ్ తాళ్లపెల్లి మహేశ్ గౌడ్, సభ్యులు మహాశివరాత్రి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 15, 16 తేదీలలో వెయ్యేళ్ల చరిత్ర కలిగిన వీణవంక శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దీవెనలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి, వనిత క్లబ్ సభ్యులు అల్లెంకి సాంబమూర్తి, రమేష్, నాగన్న, విశ్వంభర్, లక్ష్మయ్య, స్థానికులు పాల్గొన్నారు.

## రాయికల్ మున్సిపాలిటీ ఎన్నికలలో కూరగాయల బండిపై జనసేన పార్టీ విన్నుత ప్రచారం

రాయికల్ మున్సిపాలిటీ 11వ వార్డు జనసేన అభ్యర్థి పాలెపు బాలరాజ్



**రాయికల్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**అభివృద్ధి జరగక లంచాలతో నిండిన జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీ గత పాలకవర్గ చెర్మన్ అధికారులతో కుమ్మక్కై ఇష్టాను రీతిగా వ్యవహరించారని,అది చూడలేక ఈ అవినీతిని అంతం చేయాలని జనసేన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం అవినీతి లేని రాయి కల్ ను చూడాలని తన వద్ద డబ్బులు లేకున్నా విన్నుతంగా కూరగాయలబండిపై పోస్టర్లు అంటించుకుని 11వ వార్డులో జనసేన అభ్యర్థి పాలెపు బాలరాజ్ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రజలు సహకరిస్తున్నారని బాలరాజు తెలిపారు.రాయికల్ మున్సిపాలిటీలో అవినీతి కూరుకుపోయి. లంచాలు లేని పని అంటూ ఈ మున్సిపాలిటీలో లేదని, ప్రజలకు సేవ చేయాలని నేను పోటీ చేస్తున్నానని ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి అని ప్రజలను కోరుతున్నాడు.ప్రజలు కూడా ఆయనకు మద్దతుగా అతని బాధను అర్థం చేసుకొని మేము మీకు ఓట్లు వేసి ఆశీర్వదిస్తామని ప్రజలు అంటున్నారు.జనసేన రాయికల్లో 2,5,8,11,12, వార్డులలో చావన్ శ్రీనివాస్,కాశ వేణి హేమలత, మ్యకల జనార్ధన్,పాలేపు బాలరాజ్,అడెపు అర్జున్ లను గెలిపించాలని బాలరాజు కోరారు.అభివృద్ధి అంటే ఏంది అనేది మేము చూపిస్తామని,పరిపాలన అందిస్తామని తెలిపారు.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్





**మంచిర్యాల,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మ్యాక్స్ షాపింగ్ మాల్ వద్ద 14,19,45,46,47,48,59 డివిజన్ల ఎన్నికల కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హాజరై మాట్లాడుతూ... మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అభ్యర్థులకు సమస్యలను పరిష్కరించే సమర్థత,నిబద్ధత ఉన్నాయని,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోటీ చేస్తున్నారని, 14,19,45,46,47,48,59 డివిజన్ల కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలందరికీ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మహిళా నాయకురాళ్లు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## హుజురాబాద్ మున్సిపల్‌పై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం..

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మంద రమేష్

21 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గోవర్ధన్ ను గెలిపించాలని ప్రచారం



హుజరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, హుజురాబాద్ మున్సిపల్‌పై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మున్సిపల్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు మంద ఉమాదేవి-రమేష్ (ఆర్కే) అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని 21 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి గోవర్ధన్ ను గెలిపించాలని కోరుతూ ఆయన ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే హుజురాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా హుజురాబాద్ కు చేసిందేమీ లేదని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని, హుజురాబాద్ మున్సిపల్ పై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హుజురాబాద్ పట్టణ ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇల్లెందు మున్సిపాలిటీ అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే.. అభివృద్ధి పనులు చూసే బీఆర్ఎస్‌లోకి..!

**ఇల్లెందు :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులను చూసి మళ్లీ కేసీఆర్ సీఎం కావాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ నేతలు భారీగా బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. ఇల్లెందులో కాంగ్రెస్ పార్టీ నుండి పలు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధి 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకులు ఔజర్ లోద్, రాంగోపాల్, అరుణ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# అల్లూరి సీతారామరాజునగర్ లో కార్వాన్ శివదీక్ష స్వాముల మహా అన్న ప్రసాద వితరణ





**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజునగర్ శ్రీశ్రీశ్రీ భూలక్ష్మమ్మ భాయ్ మైసమ్మ దేవాలయం సన్నిధి వద్ద శివదీక్ష కార్వాన్ శివదీక్ష స్వాములు బురుజుల వెంకటేష్ గురుస్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్మించడం జరిగింది.ఈఅన్న ప్రసాదం వితరణ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు,ప్రజలు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.అన్నం పరబ్రహ్మ స్వరూపంగా భావించి,మానవ సేవయే పరమావధిగా సేవలందించడం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శివదీక్ష స్వాములు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహ కారదర్శి శివదీక్ష గురుస్వామి ప్రభుపూజారి శివకుమార్ రమేష్ కొండన్న అంజి నాగరాజు శ్రీకాంత్,శివ స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ బోహిని దర్శన్ చేతుల మీదుగా డ్రైనేజీ పనులకు భూమిపూజ



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ లోని ఇమంపురా కార్పొరేటర్ బడ్జెట్ లో నుండి రూ.20లక్షలతో డ్రైనేజీ పైప్ లైన్ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్ హాజరై భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బోహిని దర్శన్ మాట్లాడుతూ. జియాగూడలోని ప్రథమ మైనబస్తీ ఇమంపురాలో డ్రైనేజీ లైన్లు చిన్న సైజులో ఉన్నందున ఎప్పుడు డ్రైనేజీ లైన్లు పొంగుతున్నాయని,అందుకు తన బడ్జెట్ నుండి రూ.20 లక్షలు కేటాహించి పైపలైన్ ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు.తాను జియాగూడ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు.ఈ సందర్భంగా ఇమంపురా నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ మాట్లాడుతూ...ఇమంపురా డ్రైనేజీ లైన్లు పొంగి పోర్లేవని వాటి వల్ల తాగు నీరు కాలుష్యం కావడం వల్ల ఎల్లప్పుడు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ,ఈ నూతన పైప్ లైన్ వల్ల ప్రజల ఇబ్బందులు తొలగుతాయని ఆశభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో నవభారత సంఘం ప్రతినిధులు డి.సంతోష్ కుమార్ వై.యాదయ్య డి.లక్ష్మినారాయణ,మధిర మహేందర్ అర్.బాలకిషన్ చాట్ల రాజేష్ ఏ.రాజు,ఎం.ప్రేమ్ కుమార్ బీజేపీ నాయకులు మనీష్ జైన్ మురళి జగదీష్ రమేష్ శ్రీనివాస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ డివిజన్ లో రూ.4.34కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల

## చిల్కానగర్ డివిజన్ కి నిధుల వరద.. కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలు,బస్తీల్లో సీసీ రోడ్ల కొరకు మరియు నూతన స్టార్మ్ వాటర్ డ్రెన్ ట్రంక్ లైన్ ఏర్పాటుకు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్,తో కలిసి శంకుస్థాపన చేశారు.చిల్కానగర్ హనుమాన్ టెంపుల్ నుండి మరల మైసమ్మ టెంపుల్ మీదుగా నాగదేవత ఆలయం నుండి చిల్కానగర్ పెద్ద మస్జిద్ వరకు సిసి రోడ్ల నిర్మాణం కొరకు రూ.54 లక్షలతో నిర్మిస్తున్న పనులకు చిల్కానగర్ రాఘవేందర్ నగర్ కాలనీలో సిసి రోడ్డు స్ట్రామ్ బార్డర్ ట్రైన్ కొరకు,రాఘవేంద్రనగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ కళ్యాణపురికాలనీలో సిసి రోడ్డు,ఈస్ట్ కళ్యాణపురిలోనీ పార్కులో జిమ్ ఎక్విప్మెంట్, ప్లేఎక్విప్మెంట్ ప్రారంభోత్సవం ఈస్ట్ కళ్యాణపురి కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవం బ్యాంక్ కాలనీ సిసి రోడ్డు మరియు స్టార్మ్ వాటర్ డ్రెన్ పైప్ లైన్ కొరకు బీరప్ప గడ్డ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ నుండి ప్రశాంత్ నగర్ వాటర్ ట్యాంక్ వరకు సిసి రోడ్డు,జాహిద్ నగర్ పిస్తా హౌస్ నుండి విజ్ఞాన్ స్కూల్ వరకు సిసి రోడ్డు,కళ్యాణపురి ఇందిరానగర్ లో సిసి రోడ్డు,శ్రీనగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్,శ్రీనగర్ కాలనీలోని స్ట్రామ్ బోర్డర్ డ్రీం పైప్ లైన్ తదితర పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...చిల్కానగర్ డివిజన్లో గత ఐదు సంవత్సరాలలో 119.34 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని నియోజకవర్గంలోనే అత్యధికంగా చిలుకానగర్ డివిజన్ కి నిధులు తేవడం జరిగిందని కార్పొరేటర్ గీతాప్రవీణ్ అనునిత్యం ప్రజలతో మమేకమై డివిజన్లో సమస్యలను ఒక ప్రణాళిక బద్ధంగా చేసుకుంటూ ముందుకు సాగినారని అభినందించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...డివిజన్లోని అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధుల సేకరణలో సహకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మేయర్ గద్వాల్ విజయలక్ష్మిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.చిల్కానగర్ డివిజన్ లోని మూడు ప్రాంతాలకు సమన్యాయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని,డివిజన్లోని ప్రజలకు ఎలక్షన్ సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు.డివిజన్లో సుమారు రూ.119 కోట్ల 34 లక్షలతో 90 శాతం పనులు పూర్తయ్యాయని మిగతా పదిశాతం పనులు కూడా వెంటనే పూర్తి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కుటుంబ సభ్యులు వివిధ కాలనీల బస్తీల అధ్యక్ష,కార్యదర్శులు మహిళలు పాల్గొన్నారు.

### శివ స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్



**ఉప్పల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)**రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి టెంపుల్ లో శివమాల ధరించిన శివ స్వాములకు బిక్షా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా శివస్వాములకు బిక్షపెట్టడం ఎంత సంతోషకరమని స్వాములందరు కఠోర దీక్ష చేస్తున్న వారికి తనవంతుగా ఒక్కరోజు బిక్ష కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాజేష్ శివ స్వామి, పూస సత్తయ్య గంగపుత్ర భాస్కర్ ఆదినారాయణ గౌడ్,గాయత్రి గౌడ్ అంబికా మహేష్ కేబుల్ అశోక్, మహమ్మద్ నయీమ్ అబ్దుల్ మదీన్ మధు బాలు తదితరులు పాల్గొన్నారు.

### వార్డు అభివృద్ధి కై కోటి ఇరవై లక్షల నిధులు మంజూరు చేపిస్తా..

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**





**బెల్లంపల్లి,ఫిబ్రవరి 08(సూర్యరేఖ)** బెల్లంపల్లి 32వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలి హారికను గెలిపించాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వార్డులోని ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు.వార్డు అభివృద్ధి కోసం ఒక్క కోటి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ వార్డ్ ప్రజలకు హామీ ఇచ్చారు.నీలి హారికను భారీ మెజార్టీతో గెలిపించి వార్డ్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అబ్జర్వర్ ఆదమ్ సంతోష్ వార్డులో పర్యటించి గడపగడప ప్రచారం చేశారు.ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులై ఉన్నారని కచ్చితంగా బెల్లంపల్లి పూర పోరులో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

### శాంతినగర్ -2 అంగన్వాడీ కేంద్రానికి పాన్ ఇండియా సహకారం..



**ఉప్పల్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**ఉప్పల్ శాంతినగర్-2 అంగన్వాడీ కేంద్రానికి ఎస్. బి.ఐ పాన్ ఇండియా సిఎస్ ఆర్ నిధుల క్రింద అంగన్వాడి కేంద్రానికి టీవీ,ఆట వస్తువులు,స్టడీ మెటీరియల్,వాటర్ ఫిల్టర్,రైస్ కుక్కర్,తదితర అవసరమైన వస్తువులు అందజేశారు. అంగన్వాడి టీచర్ తిరుమల మాట్లాడుతూ...ఎస్బిఐ సిఎస్ఆర్ నిధుల ద్వారా అంగన్వాడి కేంద్రానికి సహకారం అందించడం చాలా అభినందనీయమని,వారు అందించిన వస్తువులు అంగన్వాడి కేంద్రానికి, ప్రీస్కూల్ పిల్లలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సర్కిల్ తెలంగాణ గాంధీ రోడ్ ఉప్పల్ బ్రాంచ్ ఎస్బిఐ చీఫ్ మేనేజర్ సుధాకర్,మిత్ర హోలీ స్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మిరెడ్డి,ఐసిడిఎస్ అల్వాల్ సిడిపిఓ స్వాతి, సూపర్వైజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### ఖాబాడ్దర్ మతోన్మాదులారా..

**పూలే విగ్రహాన్ని కూల్చాలని చుస్తే,మీఅంతు చూస్తాం..**
**జ్యోతిరావు పూలే సేవ సంఘం ఉపాధ్యక్షులు హెచ్చరిక**



**ధన్వాడ,ఫిబ్రవరి 08(సూర్యరేఖ)** జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదంటూ ధన్వాడ మండల జ్యోతిరావు పూలే సేవా సంఘం ఉపాధ్యక్షులు కురువ నవీన్ హెచ్చరించారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో సోషల్ మీడియాలో ఓ హెచ్చరికను జారీ చేశారు. పూలే...చత్రపతి శివాజీ చరిత్ర గురించి మీకేం తెలుసునని ప్రశ్నించారు. పూలే.. శివాజీ చరిత్ర గురించి మాలాంటి బహుజనులకు తెలుసునన్నారు.శివాజీకి పట్టాభిషేకం చేయటానికి, ఈయన శూద్రుడు అని,మోకాళ్ళతో బొట్టు పెట్టిన మీరు...శివాజీ వారసులు ఎలా అవుతారు అని నవీన్ ప్రశ్నించారు.శివాజీ గొప్ప తనాన్ని చెప్పిందే మా శూద్రుడు జ్యోతి రావు పూలే అని చెప్పుకొచ్చారు.తెల్లాపూర్ పట్టణంలో "జ్యోతిరావు పూలే" విగ్రహాన్ని కూల్చాలని చూసిన, మతోన్మాద్దులపై తక్షణమే పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలనీ కురువ నవీన్ డిమాండ్ చేశారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగురవేద్దాం..!

## 1500 మందికి పైగా ఓటర్లతో బీఆర్ఎస్ భారీ ర్యాలీ..

**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లోని మల్ శెట్టిగూడ, శేరిగూడలోని 14,15,16 వార్డులలో 1500 మంది ఓటర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి క్యామా మల్లేష్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి, పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ 14,15,16 వార్డుల అభ్యర్థులు





బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పెద్ద ఎత్తున మహిళా ఓటర్లు,యువకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్..



**ధన్వాడ,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** పదవ తరగతి విద్యార్థులకు షేర్ కృష్ణారెడ్డి పారిజాత ఆధ్వర్యం లో ఆదివారం నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ ఎంతో దిగ్విజయంగా జరిగింది. ఈ పరీక్ష 2002 సంవత్సరం నుంచి రెండు దశాబ్దాలుగా నిర్విరామంగా కొనసాగుతున్నది. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈపోటీ పరీక్షలో ధన్వాడ మండలం నుండి 250విద్యార్థులు పరీక్ష రాయడం జరిగింది.ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటాయని తెలిపారు.ఈ పోటీ పరీక్ష ఫలితాల ను త్వరలోనే ప్రకటించి విజేతలకు బహుమతు లు అందించబడుతుందని తెలియజేశారు.ఈ మండలంలో పరీక్ష నిర్వహణలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయులు సికిందర్,చిన్న రాయుడు శ్రీనివాసులు అయ్యపురెడ్డి రాకేష్ చంద్రశేఖర్,కృష్ణ కుమార్, రాజశేఖర్,గోవర్ధన్ పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీలో ఎన్నికల కోఆర్డినేటర్ పరమేశ్వర్ రెడ్డి అభ్యర్థుల విజయం కోసం ప్రచారం..



**ఉప్పల్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** భువనగిరి మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ కో–ఆర్డినేటర్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,భువనగిరి మున్సిపాలిటీలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి 32,33 వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి భూషపాక అండాలు,భాష బోయిన రాజేష్,ల తరపున విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అనుభవజ్ఞులైన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి హాజరైన కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** ఉప్పల్ న్యూభరత్ నగర్ లో చంద్రశేఖర్ రెడ్డి అద్వర్యంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ కల్యాణానికి మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఆదివారం రేణుక ఎల్లమ్మ కళ్యాణం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి కల్యాణంలో పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సల్ల ప్రభాకర్ రెడ్డి కృష్ణరెడ్డి, ప్రశాంత్ రెడ్డి హనుమంత్ బాబీ రామకృష్ణ, సురేష్,కిరణ్ రాజు కృష్ణరెడ్డి బుచ్చిరెడ్డి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బిజెపి నేత పుప్పాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బిజెపి జెండా ఆవిష్కరణ



పాల్గొన్న మాజీ కౌన్సిలర్ బొంగులూరి శ్రీనివాస్ శర్మ



**ఉప్పల్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** బిజెపి సీనియర్ నాయకులు పుప్పాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చిలుకానగర్ డివిజన్ ఆదర్శనగర్ కాలనీలో భారతీయ జనతా పార్టీ జెండాను మాజీ కౌన్సిలర్ బొంగులూరి శ్రీనివాస్ శర్మ బీజేవైఎం రాష్ట్ర నాయకులు,తెలంగాణ సంపత్,లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి మోడీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు బ్రహ్మరథ పడుతున్నారని,జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం తథ్యం అని పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల ను గెలిపించాలని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పలుగుల యాదగిరి ఆకుల ఆంజనేయులు అజయ్ గుప్తా, అశోక్ రెడ్డి, నల్లు పురుషోత్తంరెడ్డి శ్రీనివాస్,నాగు నరసింహ పలుగుల వేంకటేష్,అమర్ వేంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి మహేందర్ ప్రశాంత్ సాయి శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## గజ ఈత పోటీలలో ప్రతిభ చాటిన ఆర్టీసీ ఉద్యోగి

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**ఆక్వా డెవిల్స్ విజయవాడ ఆధ్వర్యంలో ఆదివారం కృష్ణానది లో జరిగిన రివర్ క్రాసింగ్ ఈత పోటీలలో ఆర్టీసీ ఉద్యోగి,అత్తాపూర్ నివాసి కొంగల శ్రీనివాస్ మరోసారి తన ప్రతిభను కనబరిచారు.దాదాపు రెండు కిలోమీటర్ల పొడవునా విజయవాడ వద్ద కృష్ణానది కృష్ణానదిలో ఈత కొట్టి కేవలం 38 నిమిషాల వ్యవధిలో తీరానికి చేరి ఆరవ స్థానంలో నిలిచారు. వరుసగా నాలుగో సంవత్సరం కూడా ఆయన ప్రతిభను కనబరచడం పట్ల విజయవాడ ఆక్వాడెవిల్స్ ప్రతినిధులు ఆయన అభినందించారు. తాను ఈత పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచడానికి ఆర్టీసీ ఉన్నతాధికారుల ప్రోత్సాహం




కారణమని కొంగల శ్రీనివాస్ ప్రకటించారు.

## ఏఏఏ గ్రాండ్ టీస్టాల్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**చిలుకానగర్‌లో 'ఏఏఏ గ్రాండ్ టీ 'స్టాల్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ క్వాలిటీ కలిగిన టీ అందించాలని యజమాన్యానికి సూచించారు. యువత కేవలం ఉద్యోగాల వెంట పడకుండా, ఇలాంటి స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుని బిజినెస్ రంగంలో అగ్రస్థానానికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీస్టాల్ యజమానులు జి.ఆంజనేయులు వారి కుటుంబ సభ్యులను"ప్రత్యేకంగా అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి,ఉద్యమ నాయకులు అంబటిజగదీష్,మాజీ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు.ఈరెల్లి రవీందర్ రెడ్డి,ఆకిటి బాల్ రెడ్డి,ముక్కాల రామకృష్ణ పాపిరెడ్డి,జిమ్ సంతోష్ రెడ్డి రాధాకృష్ణ, ఫోటోల రాజు,బాలచందర్,గోవర్ధన్ రెడ్డి.శ్రీనివాస్ యాదవ్ మౌలాలి ఉమేష్ సింగ్ కోనానిమహేందర్ రెడ్డి,తమ్మల పరమేష్ విజయేందర్ రెడ్డి,అనీఫ్,గౌస్,షఫీ, మహమ్మద్,రఫీక్,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి విరాళాన్ని అందించిన దాతకు సన్మానం..



**నిజాంపేట,ఫిబ్రవరి8(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి ఆదివారం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన ఏనుగు లత లోహిత్ రెడ్డి,లు రూ.1లక్ష 5వేలను విరాళంగా అందించారు.వీరిని గౌడ కులస్తులు శాలువాతో సన్మానించారు.అలాగే ఆలయానికి విరాళంగా సహకరించిన ఏనుగులత లోహిత్ రెడ్డి,నిహిత్ రెడ్డి,శివానిరెడ్డి,లకు అమ్మవారి అనుగ్రహం ఉండాలన్నారు.గౌడ సంఘం తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి లక్ష్మిఅంజాగౌడ్,గౌడ కులస్తులు బజార్ సిద్ధగౌడ్,జీడి చిన్న అంజాగౌడ్, బజార్ బాలాగౌడ్,జీడి.చంద్రకాంత్ గౌడ్,వెల్దుర్తి శ్రీకాంత్,గౌడ్ బజార్ రంజిత్ గౌడ్,జీడి రాజుగౌడ్, ప్రణయ గౌడ్,విగ్నేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## మాల కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలు..



**నిజాంపేట,ఫిబ్రవరి8(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం మాలపోచమ్మతల్లికి మాల కులస్తులు బోనాలను సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మాల కులస్తుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా పోచమ్మ తల్లికి ధూప దీప నైవేద్యాలతో అమ్మవారికి చలి బోనాలు సమర్పిస్తామన్నారు.అమ్మవారి కృపతో గ్రామస్తులంతా అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సంవత్సరం కూడా వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని వేడుకున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండారి ఎల్లం,టంకరి ప్రశాంత్,మాల కుల సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడలో ఇరుముడితో బయలుదేరిన శివ స్వాములు



**ధన్వాడ,ఫిబ్రవరి 08(సూర్యరేఖ)** మండల కేంద్రమైన ధన్వాడ సాంబర్ల తోట ఎన్టీఆర్ కాలనీ శ్రీశ్రీ వృద్ధ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఉన్న శివస్వాములు బృందం ఇరుముడితో శ్రీశైలంకి బయలుదేరారు.ఈ కార్యక్రమంలో అర్చకులు మఠం చంద్రశేఖర్ పటేల్, నర్సింలు గురుస్వామి శివ స్వాములు పటేల్ యాదేష్ జి.కురుమయ్య అలుగు మీది బాలరాజ్, కురుమూర్తి అరుణ్ స్వామి,గౌతమ్ స్వామి,కైలాస్ స్వామి శ్రీశైలంకి బయలుదేరారు. అంతకు ముందు దేవాలయంలో శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ బిజెపికి బిగ్ షాక్..మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

భారీ అనుచరగణంతో శీలం తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిక..

స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతోనే.. రాజేంద్రనగర్ అభివృద్ధి కుంటుపడింది..

కాంగ్రెస్,బీజేపీలకు పుట్టగతులుండవ్..ఆ పార్టీల పతనం ఆరంభమైంది..

మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి...బీఆర్ఎస్‌లో భారీ స్థాయిలో బిజెపి నాయకుల చేరిక





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**కాంగ్రెస్,బీజేపీలకు తెలంగాణలో పుట్టగతులుండవని,ఆ పార్టీల పతనం మొదలైందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి అన్నారు.ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ గగన్ పహాడ్ బస్తీకి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి తన 100మంది అనుచరగణంతో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పి.కార్తీక్ రెడ్డి,ల సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.పార్టీలో చేరిన శీలం తిరుపతిరెడ్డి అనుచరవర్గానికి సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గ ఇన్ చార్జి పి.కార్తీక్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.శీలం తిరుపతిరెడ్డి చేరికతో బిజెపి పార్టీకి రాజేంద్రనగర్ సర్కిల్ లో పెద్ద దెబ్బ తగిలినట్టు పరిశీలకులు భావిస్తున్నారు.ఈ సందర్భంగా పి.సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. పార్టీలో చేరిన వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పగా కాపాడుకుంటామని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.రాబోవు రోజులో బిఆర్ఎస్ పార్టీ విజయమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు.బీజేపీ పార్టీకి మతం దేవుడు, కులం పేరుతో రాజకీయాలు చేయడం తప్ప..ప్రజల అవసరాలు గుర్తుకు రావన్నారు. కాంగ్రెస్ మార్పు తీసుకొస్తామని ప్రజలకు తప్పుడు హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను నెరవేర్చడం లేదన్నారు.



కేసీఆర్ అభివృద్ధి పితామహుడని,తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడని పేర్కొన్నారు.కెసిఆర్ పదేళ్లలో జనారంజక పాలన అందించారని గుర్తు చేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందన్నారు.ఏ మొహం పెట్టుకొని మున్సిపల్ ఎన్నికలలో ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఎంతో మంది ముందుకు వస్తున్నారని తెలిపారు.పార్టీకి కష్ట కాలంలో పనిచేసే కార్యకర్తలను ఎప్పుడు గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీల చేరిన వారిలో ఔరాది రమేష్ ముదిరాజ్,పట్లోళ్ల శ్రీధర్ రెడ్డి, మాడపాటి కిషోర్ కుమార్,సూరెడ్డి వెంకటరెడ్డి, ఎనుముల ధనంజయరెడ్డి,చిట్టే మురళి మోహన్,సూరెడ్డి సాయికృష్ణారెడ్డి సూరారం దేవేందర్ రెడ్డి ఏ.అమ్రేష్,కొత్తకాపు అశోక్ రెడ్డి సిద్దయ్య శెనగపల్లి శ్రీకాంత్ రెడ్డి బదక్ నరసింహులు ఎర్ర రవి,వెంకటేష్ సిహెచ్. వెంకటేష్,సతీష్ గౌడ్ మల్లపురం వెంకటేష్ దశరథ్,జోగి జగన్,ఈర్లపల్లి ప్రవీణ్, మల్లారెడ్డి రాజ్ రెడ్డి,తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సర్పంచుల మాజీ అధ్యక్షుడు సూరెడ్డి కృష్ణారెడ్డ,రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి,హైదర్ గూడ,సులేమాన్ నగర్ డివిజన్ల అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి ఎస్. వెంకటేష్ చెట్టిగారి నరేందర్ రావు మహమ్మద్ జహీరుద్దీన్,కోలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,నోముల రాముయాదవ్ గుమ్మడి కుమార్ ఈర్లపల్లి ప్రవీణ్, కొంపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# ఐఖ్యతతోనే రాజకీయ ఎదుగుదల

గతం,గతహ ఎన్నికల్లో పోటీకి మేము సైతం.. పద్మశాలీయుల స్పష్టీకరణ..

మైలార్ దేవ్ పల్లి,కాటేదాన్ డివిజన్లలో పద్మశాలిల పోటీ షూరు..

అధికార,ప్రతిపక్ష పార్టీలు పద్మశాలిలకు టికెట్లు ఇవ్వాల్సిందేని సంయుక్తంగా నిర్ణయించిన పద్మశాలి సంఘాలు..

ఇప్పటి వరకు గెలిపించాం..ఇక గెలిచి సత్తా చాటుతామంటున్న నేతలు.

లక్ష్మిగూడ వాంబే కాలనీలో జరిగిన ఉమ్మడి డివిజన్ ముఖ్యనాయకుల ముఖాముఖిలో నిర్ణయం..

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**సామాజిక ఐఖ్యతతోనే రాజకీయ ఎదుగుదల సాధ్యమని,ఆ దిశగా రానున్న గ్రేటర్ ఎన్నికలకు సిద్ధం కావాలని పద్మశాలి ప్రతినిధుల బృంధం సంయుక్తంగా నిర్ణయించింది.రాజకీయ నాయకులను ప్రజా ప్రతినిధులుగా గెలిపించడంలో మెజారిటీ ఓటర్లుగా సత్తాతున్న తాము రెండు దశాబ్దాల పూర్వం కోల్పోయిన పద్మశాలి ప్రజా ప్రాతినిధ్యం తిరిగి సాధించుకోవాలని తీర్మాణించారు.ఆదివారం జరిగిన చర్చ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఉమ్మడి మైలార్ దేవ్ పల్లి డివిజన్ పద్మశాలీల రాజకీయ చైతన్య ముఖాముఖి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరైన వివిధ బస్తీలు, కాలనీలకు చెందిన పద్మశాలి సంఘాల యువజన సంఘాల నాయకులతో సుదీర్ఘంగా చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ లో మునిసిపాలిటీల విలీనం, పాత డివిజన్ల పునర్విభజనలో భాగంగా కొత్త డివిజన్ లుగా ఏర్పాటు కానున్న కాటేదాన్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ల నుంచి కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీ చేయాలని రంగంలోకి దిగే పద్మశాలి అభ్యర్థుల గెలుపుకు ఏ విధంగా కృషి చేయాలన్న సమాలోచనను వారు చేశారు.అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు కార్పొరేటర్ గా పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న పద్మశాలిలకు ఆయా పార్టీలలో అవకాశం ఇవ్వాల్సిందే



నని డిమాండ్ చేశారు. ఏ పార్టీ పద్మశాలీలకు టికెట్ ఇచ్చినా గెలిపించుకు తీరుతామని ముక్తకంఠంతో చెప్పారు.ఆయా పార్టీలు పద్మశాలి నాయకత్వాన్ని స్వాగతించని,పక్షంలో స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల భరిలోకి ఆసక్తి ఉన్న పద్మశాలి నాయకులు దిగి సత్తా చాటాలని పలువురు అభిప్రాయ పడ్డారు. ఇప్పటి వరకు గెలుపోటములు నిర్దేశించిన తాము పోటీ చేసి ప్రజా ప్రతినిధులుగా గెలవక పోతే,మరో రెండు దశాబ్ధాలు రాజకీయంగా ప్రజా ప్రాతినిధ్యం కోల్పోవడం ఖాయమన్న నిర్ణయం అందరు వ్యక్తం చేశారు. పద్మశాలి సామాజిక వర్గాన్ని ఆధరించి ఏ పార్టీ టికెట్లు ఇచ్చిన ఆపార్టీ అభ్యర్థులుగా తమ సామాజిక వర్గ నాయకత్వాన్ని గెలిపించి ఆయా పార్టీలకు బహుమతిగా ఇస్తామని తేల్చిచెప్పారు. లేని పక్షంలో ఆయా పార్టీలకు తగిన రాజకీయ బుద్ది మెజారిటీ ఓటర్లుగా పద్మశాలిలు చెప్పడానికి కార్యాచరణ సిద్ధం చేసి రంగంలోకి దిగుతామని హెచ్చరించారు. కాగా కాటేదాన్ డివిజన్ నుంచి అన్ని పార్టీలలో ముఖ్య నాయకులను గుర్తించి పార్టీలలు టికెట్ ఇవ్వాలని లేనిచో ఉమ్మడి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తామని ఈ సమావేశంలో పద్మశాలి నాయకుల అందరి దృష్టికి తీసుకువచ్చారు. పద్మశాలి పెద్దలు జేఏసీ నాయకులు మునగపాటి వెంకటేశ్వర్లు. సంకూరి జయప్రకాష్,మసున వెంకటేష్, కాశీగారి యాదగిరి,పులిజాల వివేకానంద ఏర్వ సత్యనారాయణ,కొంపల్లి జగదీశ్ ఉష్కమూరి విజయ్ కుమార్ సూర్యనారాయణ సూర్యకిరణ్, వివిధ ప్రాంతాల ప్రతినిధులు సిరిసాల నారాయణ, బిర్రు రాధాకృష్ణ,బొల్ల వెంకటేష్,కోట శ్యామ్ కుమార్, యంజాల మహేష్ రాజ్,గంజి లాలీశ్వర్ దొంతరాజు, గంజి రాజు,శిరందాసు నరేందర్ సంకూరి శ్రీకాంత్, నారాయణ శిరందాసు ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో అనాధ మహిళలకు సామూహిక సీమంతాలు..

ముఖ్యఅతిథిగా హాజరైన ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** భాగ్యనగర్ మహిళా సంఘం 8సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అనాధ మహిళలకు శ్రీమంతాలు సాంప్రదాయ పద్ధతిన ఘనంగా నిర్వహించారు.న్యూటీమ్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...భాగ్యనగర్ మహిళా సంఘం గత ఎనిమిది సంవత్సరాలుగా చేస్తున్న సేవా చేయడాన్ని అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,భాగ్యనగరం మహిళా సంఘం చేపట్టే కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.కార్యక్రమంలో భాగ్యనగర్ మహిళా సంఘం బోర్డు మెంబెర్స్ ఫౌండర్,అధ్యక్షులుఉప్పల నిర్మల ప్రధాన కార్యదర్శి ప్రశాంతి గుప్తా,కోశాధికారి పావని,వైస్ ప్రెసిడెంట్ శ్రీవాణి,అడిషనల్ సెక్రటరీ పిఆర్ శ్రీదేవి,వీఆర్వో శైలజ,ఆర్గనైజర్ జయలక్ష్మి,ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగలక్ష్మి,టూర్ కమిటీ సరోజ కో- ఆర్డినేటర్ సత్య ప్రోగ్రాం చైర్ పర్సన్ గుంత భారతి,మీడియా చైర్ పర్సన్ విజయగుప్తా,మెంబర్షిప్ డెవలప్మెంట్ పర్సన్ శారద, డివోషనల్ చైర్ పర్సన్ హెచ్.శ్రీదేవి,కర్చలర్ చైర్ పర్సన్ వనజ,టూర్ కమిటీ సముద్రాల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటాపోటీ ప్రచారం..




**కామారెడ్డి,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీలు ఎన్నికల ప్రచారం పోటాపోటీగా నిర్వహిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ సుడిగాలి పర్యటనలు చేస్తూ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తున్నారు.ఈసారి ఎలాగైనా కామారెడ్డి మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పట్టుదలతో రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు.అన్ని తానై ప్రతి వార్డు తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలనుకోరుతున్నారు.భారతీయ జనతా పార్టీ తరపున స్థానిక శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్నారాజులు,ప్రతి వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తనయుడు ప్రతి వార్డులో తిరుగుతూ భారత రాష్ట్ర సమితి అభ్యర్థుల తరఫున ప్రచారం చేస్తున్నారు.కామారెడ్డి మున్సిపాలిటీలో 49వార్డులలో కాంగ్రెస్ పార్టీ 49 వార్డులు పోటీ చేస్తుంది.భారతీయ జనతా పార్టీ కూడా 49 వార్డుల్లో బలమైన అభ్యర్థులను రంగంలోకి దించింది.జనసేన పార్టీ ఏడువార్డులలో పోటీ చేస్తుంది.ఎంఐఎం ఏడు స్థానాల్లో పోటీ చేస్తుంది. కామారెడ్డి మున్సిపాలిటీలో మాత్రం కాంగ్రెస్ వర్సెస్ బిజెపి అన్నట్టుగా ప్రచార సరళి చూస్తే కనిపిస్తుంది.

## నేటి నుంచి ఆన్లైన్ లో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ..




**నాంపల్లి, హైదరాబాద్, ఫిబ్రవరి08 (సూర్యరేఖ)**సమాచార పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో 2026-2028వ సమత్సరానికిగాను జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీకోసం ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్,జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్ హరిచందన దాసరి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రస్తుతం కార్డుల కాల పరిమితి గడువు ఈనెల 28వ తేదితో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు 2026 నుండి 2028వ సంవత్సరానికిగాను కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు ఆమె తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారికి సమర్పించాలని కోరారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌర సంబంధాలశాఖ అధికారిక వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.జిల్లా స్థాయిలో ఆన్లైన్ దరఖాస్తులను ఈనెల 9వ తేది నుంచి సమర్పించాలని అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఓ ప్రకటనలో తెలిపారు.

# వార్డు అభివృద్దే నా ధ్యేయం





**బెల్లంపల్లి,ఫిబ్రవరి08 (సూర్యరేఖ)**బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చింతల వసంత గెలుపు బాటలో దూసుకుపోతుంది.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శనివారం వార్డుకు చేరుకొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 50నుండి100కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మున్సిపాలిటీలో అభివృద్ధి పథకాలు అమలుపరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో ఉన్నాయని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళు వృద్ధాప్య పింఛన్లు,రేషన్ కార్డులు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి వార్డులో సిసి రోడ్లు డ్రైనేజీ,మురికి కాలువల నిర్మాణం,ఓపెన్ జిమ్ చిల్డ్రన్స్ పార్క్ లాంటి ప్రభుత్వ పథకాలు అమలు పర్చడం కోసమే కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికల బరిలో నిలిచిందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు స్థానిక బస్తీ ప్రజలు పెద్ద ఎత్తున బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట నాయకులు ముచ్చర్ల మల్లయ్య,చిలుముల శంకర్,దేవసాని ఆనంద్ దెబ్బటి రమేష్,కన్నూరి వెంకటేష్ చింతల లోకేశ్వర్ బొల్లి వంశీ జీవరత్నం కన్నూరి రాజలింగు కొమిరెడ్డి అనిల్,తదితరులు ఉన్నారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులకు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ఉప్పల్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతనంగా ఏర్పడిన అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్,కమిటీ సభ్యులకు ఆదివారం ఘనంగా సన్మానించారు. రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు కార్యాలయంలో నూతనంగా ఏర్పడిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కిషోర్,వారి కార్యవర్గ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో



ఘనంగా సన్మానించడం జరిగింది. సీనియర్ పాత్రికేయుల ఆధ్వర్యంలో ఉప్పల్లో మొదటిసారి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ఏర్పాటు అభినందనీయం అన్నారు.ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ (కంటెస్టెడ్ కార్పొరేటర్ )ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు, విశ్వబ్రాహ్మణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతిచారి పాల్గొన్నారు.

# చేయి'గుర్తుతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం

**కామారెడ్డి,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణంలోని 8,12,31,34,35,36,37 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన బీఆర్ఎస్ కుటుంబ పాలనను,బిజెపి ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ప్రసంగం చేశారు.అబద్ధాల బీఆర్ఎస్ విభజన బిజెపి రెండింటినీ బంగాళాఖాతంలో కలపాలి మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు. కాళేశ్వరం వారి ఏటీఎం. ధరణి వారి ధనదాహం బీఆర్ఎస్ పై షబ్బీర్ అలీ నిప్పులు చెరిగారు.పదేళ్ల కాలంలో నీళ్లు ఫామ్ హౌస్ కు, నిధులు కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్లాయని తీవ్రంగా విమర్శించారు.నీళ్లు,నిధులు నియామకాలు అనే ఆకాంక్షలను కాలరాసి కేవలం ఒక్క కుటుంబం మాత్రమే లబ్ది పొందిందని ఆరోపించారు.ధరణి పోర్టల్ సామాన్య రైతులకు శాపంగా మారింది,"అని షబ్బీర్ అలీ విమర్శించారు.

**బిజెపి -బిఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు ముఖాలు..**



బిజెపి ఎమ్మెల్యే వైఖరిని తప్పుబడుతూ,ఢిల్లీలో దోస్తీ -గల్లీలో కుస్తీ పడుతున్నట్లు ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి.బిఆర్ఎస్ అవినీతి పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ధరల పెరుగుదలతో సామాన్యుడి నడ్డి విరుస్తూ,మతం పేరుతో రాజకీయాలు చేయడం బిజెపి నైజమని దుయ్యబట్టారు.కాంగ్రెస్ అధికారంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు భరోసా సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని స్పష్టం చేశారు.మార్పు కావాలి -కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ముందుకు సాగాలి కామారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి అభివృద్ధికి బాట వేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.ఈ ప్రచారంలో వార్డు అభ్యర్థులు,స్థానిక నాయకులు,భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మేడ్చల్ లో ఘనంగా బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**మేడ్చల్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**ఌమేడ్చల్ పట్టణంలోని బొడ్రాయి ద్వితీయ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రరెడ్డి,లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మరి నర్సింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉద్దండపురం సత్యనారాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివశంకర్,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మున్సిపల్ సర్కిల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు రమణారెడ్డి మాజీ కౌన్సిలర్ రాఘవేందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు రామన్న గారి సంతోష్ గౌడ్,మురళి గౌడ్,దుర్గం వెంకటేష్, దుబ్బ రామస్వామి మేకల రాజశేఖర్ రెడ్డి,ఆరే సన్నీ కుమార్ వంజరి,యువజన అధ్యక్షులు లవంగ రాకేష్ ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు గుండా శ్రీధర్ సోను మల్లేష్,భక్తులు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార ముందంజలో కాంగ్రెస్ అభ్యర్థి సత్యపాల్



**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**క్యాతనపల్లి మున్సిపాలిటీలో 16వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గంగారపు సత్యపాల్ ఎన్నికల ప్రచారంలో ముందంజలో దూసుకెళుతున్నారు.వార్డులో ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ మద్దతు కోరుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలపై సత్యపాల్ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చుతోందో వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని,తనకు అవకాశం కల్పిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తమ ఓటును చేతి గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

## పీవోలు,ఏపీవో ల అవగాహన సదస్సు..



**లక్షెట్టిపేట,ఫిబ్రవరి 08 (సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధి లో ఈనెల 11న జరగనున్న రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పీవోలు, ఏపీవోలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రత్యేక అధికారి తహసిల్దార్ దిలీప్ హాజరై మాట్లాడుతూ. పోలింగ్ ప్రక్రియలో పారదర్శకత,క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని అన్నారు.ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ ప్రక్రియను ఏలాంటి తప్పిదాలకు తావు లేకుండా నిర్వహించాల్సి న విధానాలపై స్క్రీన్ ద్వారా సమగ్ర అవగాహన కల్పించారు.బ్యాలెట్ బాక్స్ ల వినియోగం పోస్టల్ ఓట్ల నిర్వహణతో పాటు, ఎన్నికల రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, పీవోలు ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మన దేశ నాయకుల చరిత్ర గర్వించదగినది..



**శివంపేట,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**మనోరబాద్ మండలంలోని పోతారం గ్రామంలో మన దేశ నాయకురాలు ఇందిరాగాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ తన సొంత నిధులతో రంగులు వేయించారు.ఈ సందర్భంగా పుట్ట వినోద్ మహేందర్ మాట్లాడుతూ. మన దేశ నాయకుల చరిత్ర గర్వించదగినదని వారిని స్మరించుకోవడం భావితరాలకు వారి యొక్క చరిత్రను తెలియజేయడం మన యొక్క విధి అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించిన సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్



**శివంపేట,ఫిబ్రవరి09(సూర్యరేఖ)** శివ్వంపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ శివంపేట లో కరెంటు లోల్టేజ్ సమస్యతో ఇబ్బందికరంగా ఉందని స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ విద్యుత్ పై అధికారులకు దృష్టికి తీసుకెళ్లగా ఎఇ నరేందర్ రెడ్డి,లైన్మెన్ సురేష్ వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ ను 100 కెవి తీసివేసి 160 కెవి పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా వారికి సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు కొవ్వూరి యాదగిరి, షేర్ పల్లి నరేష్,కామల్యగారి మల్లేశ్వరి నర్సింలు, తాజా మాజీ వార్డు సభ్యుడు కొవ్వూరి వెంకటేష్ కామల్య గారి లక్ష్మీనారాయణ సాయి,జోగిని నవీన్, బిస్కుందు ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఎస్.ఎం. ఫంక్షన్ హాల్ లో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ.,ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ. 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో 800ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు.ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరుగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిసిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని, పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని,12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు,సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కుతప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సందర్శించి నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సి.సి.కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో బీఆర్ఎస్ హవా..

**33వ వార్డులో ప్రజల ఆదరణ**

**గెలుపు దిశగా బీఆర్ఎస్ పార్టీ**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 33వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గడపగడపకు తిరుగుతూ కౌన్సిలర్గా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. వార్డులో ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.వార్డులో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి ప్రభుత్వ,మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సీసీ రోడ్లు,డ్రైనేజీ,పారిశుధ్యం,వీధిదీపాలు వంటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు అలాగే తెలిపారు.అలాగే కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్,రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరేలా గడపగడపకు వెళ్లి అందిస్తానని,వార్డు ప్రజలకు రాబోయే ఎన్నికల్లో కూడా వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని, సమస్యల పరిష్కారమే ఏజెండాగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముక్త స్రవంతి,ముక్త ప్రవీణ్ కారు గుర్తుకే ఓటేసి తమకు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రేవెల్లి విజయ్,ఎస్.కె మునీర్, బిఆర్ఎస్ నాయకులు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వరిగుంతం గ్రామంలో యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యారోగ్య శిబిరం..



**కొల్చారం,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఆదివారం గ్రామ సర్పంచ్ పుట్లవెల్ల మోహన్ మాజీ జెడ్పిటిసి ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్,లు ప్రారంభించారు.మాజీ జెడ్పిటిసి ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ...ప్రతి రెండు మూడు నెలలకు మా గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాలని, తమ వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు. గ్రామ సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు.ఏదైనా వైద్యపరంగా సమస్య ఉన్నట్లయితే యశోద హాస్పిటల్ (సికింద్రాబాద్)యజమాన్యంతో మాట్లాడి అవసరమైన మేరకు తక్కువగా మాట్లాడి ఆపరేషన్ చేయించడానికి తమ వంతుగా కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ అన్నారు.ఈ కార్యక్రమంలో యశోదహాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేట మున్సిపాలిటీలో రసవత్తర పోరు

**ఓటర్ను ప్రసన్నం చేసుకోవడానికి తైలాలు సిద్ధం..**

**ఓటుకు వెయ్యి నుంచి రెండు వేలకు ఇవ్వడానికి సిద్ధమవుతున్న నాయకులు..**

**పేటలో పుంజుకుంటున్న బిజెపి కింగ్ మేకర్ కానున్న బిఆర్ఎస్**

**ప్రచార పర్వాన్ని హోరెత్తిస్తున్న పార్టీలు..**






**నారాయణపేట(ధన్వాడ),ఫిబ్రవరి 08(సూర్యరేఖ)** మున్సిపాలిటీ ప్రచార పర్వం ముగుస్తుండడంతో పేట మున్సిపాలిటీలో కాంగ్రెస్,బిజెపి,బీఆర్ఎస్ ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆ పార్టీల నాయకులు ప్రచార పర్వాన్ని కార్యకర్తలతో ఓరెత్తిస్తున్నారు. కౌన్సిలర్ అభ్యర్థుల వార్డులలో అభివృద్ధి కోసం హామీలను ఇస్తూ ఓటర్లను ఒడిసి పట్టేందుకు చివరి అస్త్రంగా అభ్యర్థులు ఓట్లను ఆకర్షించేందుకు తైలాలు సిద్ధం చేసుకుంటున్నారు.నారాయణపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ బిజెపి బీఆర్ఎస్ ప్రధాన పార్టీల మధ్యనే రసవత్తరంగా త్రిముఖ పోటీ ఉన్నప్పటికీ ప్రచార సరళని పరిశీలిస్తుంటే నారాయణపేటలో బిజెపి పార్టీ బలం పొంజుకున్నట్లుగా కనిపిస్తుంది.అయినప్పటికీ పీట మునిసిపాలిటీ పీఠం కైవసం చేసుకోవడానికి ఎవరికి కూడా స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితిలో కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఈ ఎన్నికల్లో బిజెపి అతి పెద్ద పార్టీగా అవతరించి అవతరించినున్నట్లు పరిశీలకులు అంచెను వేస్తున్నారు.అధికార పార్టీ పలు ప్రభుత్వ పథకాలతో ప్రచారం చేస్తున్నారు..బిజెపి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలు ప్రధాని నరేంద్ర మోడీని ప్రచారస్త్రాలుగా బిజెపి పార్టీ నాయకులు వాడుకుంటున్నారు ఇప్పటికే బిజెపి తరఫున ఆ పార్టీ బిజెపి ఎంపీ డీకే అరుణతో పాటుగా బిజెపికి చెందిన కర్ణాటక మాజీ ఎమ్మెల్యే శివరాజ్ పార్టీ నాగరావ్ నామోజీ అతని పాన్ రెడ్డి,తో పాటు పలువురు ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున కుంభం శివకుమార్ రెడ్డి ప్రచారంలో పాల్గొని పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరఫున నారాయణపేటలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.పీట పట్టణంలో మేము చేసిన అభివృద్ధి ఉంది కాంగ్రెస్ పార్టీ వచ్చి చేసింది ఏం లేదంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు.పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు అహర్నిశలు గెలుపు కోసం కృషి చేస్తున్నారు.పేట పట్టణంలో ఉన్న 24 వార్డులో బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ లు హోరా హోరీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.అయితే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కింగ్ మేకర్ గా అవతరించినట్లు విశ్లేషకులు అంటున్నారు.మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పార్టీ అభ్యర్థుల కోసం ప్రతి గడపకు వెళ్లి ఓటును అభ్యర్థిస్తున్నారు.పలు



వార్డుల్లో రాజేందర్ రెడ్డికి చూస్తే నా అభిమానంతో ఆ పార్టీ అభ్యర్థుల సైతం జోష్ గా ముందుకు వెళ్తున్నారు.పార్టీ కాంగ్రెస్ గెలుపు కోసంకృషి చేస్తున్నారు.ఏది మైనప్పటికీ నారాయణపేట మున్సిపాలిటీ దక్కించుకోవడం కోసం ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓరెత్తిస్తున్నారు కాగా ఓటర్లను ఆకట్టుకోవడానికి పార్టీల నాయకులు తైలాలు సిద్ధం చేసుకున్నారు. ఓటుకు వెయ్యి నుంచి రెండువేల దాకా ఇవ్వడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.గెలుపే ధ్యేయంగా ప్రచారం కొనసాగుతుంది.

## కరాటేలో బీఎన్ఆర్ విద్యార్థుల ప్రతిభ..

**బెల్టుల ప్రధానంతో పాటు ప్రశంసా పత్రాలు అందజేత..**




**మేడ్చల్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**మేడ్చల్ సర్కిల్ పరిధిలోని పూడూర్-కిష్టాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న బిఎన్ఆర్ పాఠశాల విద్యార్థులు డైనమిక్ సోటోకన్ కరాటే బెల్ట్ టెస్ట్,లో సత్తా చాటారు. ఆదివారం కాలకల్ కెల్లార్ వెంచర్లో జరిగిన బెల్ట్ టెస్ట్ ప్రధానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.కరాటే మాస్టర్ రవీందర్ విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తూ శిక్షణ ఇస్తున్నారు.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ రవీందర్ మాట్లాడుతూ...విద్యార్థులకు విద్యార్థి స్థాయి నుండే కరాటే నేర్చుకోవడం వల్ల తమ స్వీయ రక్షణకు ఎంతగానో తోడ్పడుతుంది అని అన్నారు.విద్యార్థుల శారీరక పెరుగుదలతో పాటు,మానసిక, దేహదారుఢ్య శక్తిని పెంపొందించుకోవడానికి,మంచి ఆరోగ్యం సంపాదించుకోవడానికి,ఈ విద్య అవసరం ఉంటుందన్నారు.ప్రస్తుత సమాజంలో ఆడ,మగ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవచ్చు అన్నారు.విద్యార్థులకు బెల్టుల ప్రధానంతో పాటు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## నన్ను ఆదరించి ఆశీర్వదించండి...

**8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి లక్కినేని సతీష్**



**ఖమ్మం,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓటర్లు లక్కినేని సతీష్ కు బ్రహ్మరథం పట్టారు.నేను నాయకుడిని కాదు.. మీకు సేవకుడిగా పని చేస్తా.! నాకు ఈ ఒక్కసారి మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి గెలిపించగలరని ప్రతి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, నరసింహారావు,వాడపల్లి శ్రీను బాలకృష్ణ,భుక్య బాలకృష్ణ బుక్ రామకృష్ణ కంభంపాటి పుల్లాచారి, శివకృష్ణ,గ్రామ కార్యకర్తలు, నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఘన రోడ్‌షో


**12 వార్డులో కాంగ్రెస్ విజయం ఖాయం..**

**సదాశివనగర్ ఫిబ్రవరి8(సూర్యరేఖ)** ఎల్లారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘన రోడ్‌షో ప్రజల అపూర్వ స్పందనతో విజయవంతంగా ముగిసింది.ఈ రోడ్‌షోకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ ముఖ్యఅతిథులుగా పాల్గొని నాయకత్వం వహించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ)అధ్యక్షుడు, జిల్లా నాయకులు,అలాగే కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ రోడ్‌షోలో ఎల్లారెడ్డి పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఎల్లారెడ్డి పట్టణంలోని12 వార్డుల్లో 12 వార్డులు కాంగ్రెస్ పార్టీనే గెలిపిస్తామని ప్రజలు ఘనంగా ప్రతిజ్ఞ



చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా మంత్రి అజహరుద్దీన్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తోందని తెలిపారు.ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణం,మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం మొత్తం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం అంటే అభివృద్ధికి ఓటు వేయడమేనని స్పష్టంగా పేర్కొన్నారు. గత 40 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి సరైన అభివృద్ధిని చూడలేదని,అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు.అమృత్ 2.0 పథకం కింద రూ.35 కోట్లతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం జరుగుతోందని రోడ్డు కనెక్టివిటీ మెరుగుపడిందని, విద్యారంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.అలాగే ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద 3500ఇళ్లు పేదలకు మంజూరు చేయడం జరిగిందని వివరించారు.ఈ రోడ్‌షోకు ఎల్లారెడ్డి పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రజల నినాదాలు విస్తృత మద్దతుతో ఈ రోడ్‌షో ఘన విజయాన్ని సాధించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# బస్సులో ఒరిజినల్ సర్టిఫికెట్లు మర్చిపోయిన యువతి







**ఆచూకీ తెలిపిన వారికి రూ.5 వేల నగదు బహుమతి..**

**సంగారెడ్డి-మెదక్ రూట్ బస్సులో ఘటన..**

**కొల్చారం,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పనూరు గ్రామానికి చెందిన ఓయువతి తన ఉజ్వల భవిష్యత్తుకు ఆధారమైన ఒరిజినల్ సర్టిఫికెట్లను బస్సులో మర్చిపోయి ప్రస్తుతం ఆందోళనలో ఉంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. పల్పనూరుకు చెందిన జుర్ల రాణి ఈనెల 5వ తేదీన సంగారెడ్డి నుంచి ఎమ్మెన్నార్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.తన వద్ద ఉన్న పదవ తరగతి షార్ట్ మరియు లాంగ్ మెమోలు,అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం షార్ట్ మరియు లాంగ్ మెమోలను బస్సులోని ప్రయాణికుల డ్యాష్ బోర్డులో ఉంచారు.ఎమ్మెన్నార్ క్రాస్ రోడ్ రాగానే హడావిడిగా దిగే క్రమంలో ఆ సర్టిఫికెట్ల ఫైలును అక్కడే మర్చిపోయారు.

**రూ.5వేలు నగదు బహుమతి**

గత మూడు రోజులుగా బస్సు డిపోల వద్ద,తెలిసిన వారి వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో బాధితురాలు కన్నీరుమున్నీరవుతున్నారు.ఒకవేళ ఎవరికైనా ఈ ఒరిజినల్ సర్టిఫికెట్లు లభిస్తే, మానవత్వంతో వెంటనే 8897570338, 8074044314 ఈ నంబర్లకు సమాచారం




అందించాలని ఆమె కోరారు.ఆచూకీ తెలిపిన వారికి కృతజ్ఞతగా 5,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు.

# నమ్మి ఓటేసిన వారికి అండగా నిలబడతా

**34వ డివిజన్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి ముస్కె రవికిరణ్ యాదవ్**

**నస్పూర్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**ప్రజల సమస్యలను నిత్యం తెలుసుకుంటూ ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా అన్ని రకాల సేవలు అందిస్తూ తనను నమ్మిన వారికి అండగా నిలుస్తానని అవకాశమివ్వండి..అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని 34వ డివిజన్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి ముస్కె రవి కిరణ్ యాదవ్ స్పష్టం చేశారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 34వ డివిజన్ పరిధిలోని నస్పూర్ కాలనీ క్వార్టర్స్ లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించగా ఆయనకు వార్డు ప్రజలందరూ అడుగడుగున నీరాజనం పలికారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ. సమస్యలను పరిష్కరించే సమర్థత,నిబద్ధత ఉన్నాయని ప్రజల నుండి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ ఆప్యాయతలను మరవలేనని,ఎక్కడికి వెళ్లినా తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తూ సత్సంబంధాలతో అపూర్వ ఆదరణ లభిస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ భారీ మెజారిటీలతో జయకేతనం ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.వార్డు ప్రజలకు స్వచ్ఛందంగా సేవా దృక్పథంతో సేవ చేసేందుకు ముందుకు వచ్చానని వార్డు ప్రజలు



తనను ఆదరించాలని కోరారు.వార్డ్ లో కనీస సౌకర్యాలు మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని,తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి వార్డు అన్ని విధాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు.వార్డులో అర్హులైన వృద్ధులు వితంతు,దివ్యాంగులకు పెన్షన్ లు మంజూరుకు కృషి చేస్తానన్నారు.నేను ఈ డివిజన్ అభ్యర్థినేనని మీకు నిరంతరం ప్రజలందరికీ నిరంతరం అందుబాటులో నిత్యం సేవకుడిలా ఉండేందుకు సింగరేణి క్వార్టర్ లోనే నివాసం ఉంటూనాన్నని తెలిపారు.ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని,వార్డులో నెలకొన్న అన్ని సమస్యలు తెలుసునని,పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని,నిస్వార్థంగా వార్డ్ ప్రజలకు సేవలు అందించేందుకు పోటీలో ఉన్నానని, చిత్తశుద్ధితో పని చేస్తానని,సింగరేణి




కార్మికులు ఆలోచించి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వార్డు ప్రజలు తనను ఆదరించి సింహం గుర్తుకు ఓటు వేసి లోకల్ అభ్యర్థి అయినటువంటి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని,అవకాశమివ్వండి.. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు ప్రశాంత్, కార్యకర్తలు,ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల కరదీపిక ఆవిష్కరణ..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** కార్వాన్ బాంజావాడి మరాఠా బస్తీలో గల తుల్జాభవాని ఆలయం ఆవరణలోని చిత్రపతి శివాజీ విగ్రహం వద్ద 19న నిర్వహించనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి (శివ జయంతి)ఉత్సవాలు చత్రపతి శివాజీ మరాఠా నవయువక మండల్ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు నరేష్ రావు జాదవ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల కరదీపిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ మరాఠా మండల్ కమిటీ ప్రధాన కార్యదర్శి మదన్ జాదవ్ పాల్గొని కరదీపిక ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మరాఠా సామ్రాజ్య స్థాపకుడు,ధైర్యసాహసాలకు మారుపేరైన శివాజీ మహారాజ్ 1630, ఫిబ్రవరి 19న శివనేరి దుర్గంలో జన్మించారన్నారు. ఆయన జయంతిని మహారాష్ట్రలో సాంస్కృతిక ఉత్సవాలు,ఊరేగింపులు కోటలపై ప్రత్యేక కార్యక్రమాలతో జరుపుకుంటారన్నారు.మరాఠా సామ్రాజ్య స్థాపకుడు హైందవీ స్వరాజ్య నిర్మాత చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని విజవంతం చేయడానికి,హిందువుల ఐక్యమత్యాన్ని చాటేందుకు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్నిజయప్రదం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మరాఠా మండల్ కమిటీ సభ్యులు మితేష్ జాదవ్ కామేశ్వర నల్వడే మోహన్ జనజీ కల్పన సీమా దుర్గేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటికి బిడ్డగా ఒక్క అవకాశం ఇవ్వండి..

**బీఆర్ఎస్ పార్టీ 2వార్డు అభ్యర్థి ఎక్కిరాల ప్రసన్నకుమార్**

**వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా..**



**కల్లూరు,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ సారథ్యం లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో పది సంవత్స రాల బిఆర్ఎస్ పాలనలో జరిగిన సంక్షేమ అభివృద్ధి పనులే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి పునాదిగా నిలుస్తాయని 2వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎక్కిరాల ప్రసన్న కుమార్ అన్నారు. ఆదివారం 2వార్డు అంబేద్కర్ నగరలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ,ప్రభుత్వ ఆసుపత్రి మినీ స్టేడియం,సిసి రోడ్లు,బస్ స్టాండ్ వంటి అభివృద్ధి పనులు బిఆర్ఎస్ పాలనకు నిదర్శనమని తెలిపారు.రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు.తాను గెలిస్తే వార్డు సమస్యలు పరిష్కరిస్తానని,సిసి రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, చెత్తకుండీలాంటి,పలు అభివృద్ధి కార్యక్రమాలు, వార్డు సభ్యులకు సమస్యలపై అందుబాటులో ఉంటానని,రెండో వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. అక్క చెల్లెమ్మలకు మీ బిడ్డగా,మీ కొడుకుగా,మీ తమ్ముడుగా నిత్యం ప్రజాసేవకే పోరాడుతానని హామీ ఇచ్చారు.కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీ గెలిపించాలని అంబేద్కర్ నగర్ ప్రజలు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నందిగాం ప్రసాద్ భద్రాచలం కోటా పుల్లమ్మ,ఎక్కిరాల ప్రభాకర్ రావు నాగేశ్వరరావు రాయల్ నాగరాజు గ్రామ బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోరు మోటర్ బిగించకుండా అడ్డుకున్న పార్టీల నాయకులు..



**రామాయంపేట,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** ఎన్నికల నిభందలకు విరుద్ధంగా మున్సిపల్ సిబ్బంది బోరులో కరెంటు మోటర్ బిగిస్తుండగా,పట్టణంలోని పలు పార్టీల నాయకులు అడ్డుకొని అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈసంఘటన ఆదివారం పట్టణంలోని ఎనిమిదో వార్డులో చోటు చేసుకుంది. మున్సిపల్ పట్టణంలోని ఎనిమిదో వార్డులో బోరు మోటర్ బిగించడానికి సిబ్బంది వెళ్లారు.అక్కడికి సమీపంలో ప్రచారం నిర్వహిస్తున్న రెండు పార్టీల నాయకులు అక్కడికి చేరుకొని పనులు ఆపివేయించారు. ఎన్నికల నిభందనలకు విరుద్ధంగా మోటర్ ఎలా బిగిస్తారని వారు నిలదీశారు.దీంతో మున్సిపల్ సిబ్బంది మోటర్ అక్కడే వదిలి వెళ్లిపోయారు.ఈ విషయమై వారు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా ఆర్ఐ కరెంటు మోటార్ ను స్వాధీనపరుచుకున్నారు.

## అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి..

**బీజేపీ అభ్యర్థి బొడ్డు నాగమణి ఇంటింటి ప్రచారం..**



**ఖమ్మం,ఫిబ్రవరి08 (సూర్యరేఖ)**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో 5వార్డు కౌన్సిలర్ బొడ్డు నాగమణి నాగరాజు ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు.బిజెపి అభ్యర్థి మరియు జిల్లా నాయకులు పొంగిలేటీ మహేందర్ రెడ్డి భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. 10వ వార్డు అభ్యర్థి బుర్రి వెంకటరామయ్య,11వ వార్డు అభ్యర్థి పసుపులేటి రజిని ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,మండల నాయకులు, జిల్లా నాయకులు పొంగులేటి మహేందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు

## నాకు ఆశీర్వదించండి, అభివృద్ధి చేస్తా..

**16వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఉబ్బన రాంబాబు**



**ఖమ్మం,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు అభివృద్ధి కొరకే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్ననని ఉబ్బన రాంబాబు అన్నారు.గురువారం16వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లు కలుసుకొని ఓట్ల అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 2003 నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని,2023 అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ గెలుపు కోసం విశేషంగా కృషి చేశానని,అనివార్య కారణాలవల్ల టిక్కెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా 16వ వార్డులో బరిలో ఉన్నానని తెలిపారు. 16వ వార్డు అభివృద్ధి కొరకే పోటీ చేస్తున్నానని,వార్డు పరిధిలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని,ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని,అలాగే మౌలిక వసతుల కల్పనలో ముందు ఉంటానని ఓటర్లకు సూచించారు.స్థానిక ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్కూల్ బ్యాగులు, నోటుబుక్కులు పంపిణీ చేస్తానని మీ కుటుంబంలో ఒక సభ్యుడిగా ఉండి మీ సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని ఈ సందర్భంగా అన్నారు.ఎన్నికల్లో నా కేటాయించిన ఎయిర్ కండిషన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.

## బీబీసాహెబ్ మక్తాలో అభివృద్ధికి పనులకు అడుగులు.!

**సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ.90 లక్షల నిధుల మంజూరు..**
**శ్రీశ్రీనగర్‌కాలనీ వాసులకు మంజూరు పత్రాలను అందచేసిన కార్పొరేటర్ రజితారెడ్డి**





**ఉప్పల్,ఫిబ్రవరి08 (సూర్యరేఖ)** జీహెచ్ఎంసీతో సమానంగా శివారు కాలనీల అభివృద్ధి కి కూడా కృషి చేస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితారెడ్డి పేర్కొన్నారు. పూర్వపీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని బీబీసాహెబ్ మక్తా లోని శ్రీశ్రీనగర్,ఎస్ఎన్. కాలనీ కృష్ణరెడ్డి కాలనీ,ఫ్రెండ్స్‌కాలనీ, అమృత కాలనీ లు ఉప్పల్ డివిజన్‌లో విలీనం అయిన విషయం తెలిసిందే. బీబీసాహెబ్ మక్తా పరిధిలోని కాలనీలలో ఇటీవల కార్పొరేటర్ మందుమల రజితారెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి,తో కలిసి పర్యటించారు.ఆ సమయంలో కాలనీవాసులు అనేక సమస్యలను వీరి దృష్టికి తెచ్చారు.అందులో భాగంగా శ్రీశ్రీనగర్ కాలనీలో దెబ్బతిన్న సీసీరోడ్ల నిర్మాణానికి రూ. 90 లక్షల నిధులను ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి మంజూరు చేయించారు. ఈ నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను పరమేశ్వర్‌రెడ్డితో కలిసి రజితాపరమేశ్వర్‌రెడ్డి కాలనీవాసులకు అందచేశారు.మిగతా కాలనీలకు సైతం త్వరలోనే అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను మంజూరు చేయించనున్నట్టుగా రజితాపరమేశ్వర్‌రెడ్డి చెప్పారు. నిధుల మంజూరునే కాకుండా సకాలంలో పనులు కూడా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఐలేష్ యాదవ్ నాగరాజ్,భారత్ రాజ్ గౌడ్ మనోజ్ హిమాముద్దీన్ నంద కిషోర్ అప్పన శ్రీనివాస్ నసీరుద్దీన్ పుల్లరావు సలా ప్రభాకర్ రెడ్డి సాయిరెడ్డి సత్యనారాయణకాలనీ వాసులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో కాంగ్రెస్ హవా







**13వ వార్డులో ప్రజల ఆదరణ..**
**గెలుపు దిశగా కాంగ్రెస్ పార్టీ..**

**బెల్లంపల్లి,ఫిబ్రవరి08 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారంలో దూసుకుపోతున్నారు. గడపగడపకు తిరుగుతూ కౌన్సిలర్‌గా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. వార్డులో ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.వార్డులో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి ఏకైక నాయకుడు బండి ప్రభాకర్ అని అక్కడి ప్రజలు తెలిపారు ప్రభుత్వ,మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సీసీ రోడ్లు,డ్రైనేజీ,పారిశుధ్యం,వీధిదీపాలు వంటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు.కల్యాణ లక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్,రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరేలా గడపగడపకు వెళ్లి అందిస్తానని వార్డు ప్రజలకు తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కూడా వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని,సమస్యల పరిష్కారమే ఏజెండాగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముక్త,స్రవంతి,ముక్త ప్రవీణ్ కారు గుర్తుకే ఓటేసి తమకు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 9వ వార్డులో ఓటరు అవగాహన సదస్సు

**రామాయంపేట,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఓటరు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు ఓటు విలువ ఎంతో గొప్పదని,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగానే ప్రతి పౌరుడికి ఓటు హక్కు లభించిందని వివరించారు.అంతటి విలువైన ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన స్వతంత్ర అభ్యర్థిని అశ్విని మాట్లాడుతూ...తాను దుర్గమ్మ బస్తీ నుండి స్వతంత్ర అభ్యర్థినిగా పోటీ చేసి ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు.ఉద్యమనేతనిగా ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన తనను ఓటుతో ఆశీర్వదించి కౌన్సిలర్‌గా గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ అవగాహన సదస్సులో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు ఓయూ శంకర్‌తో పాటు ఆయన బృందం పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే దుర్గమ్మ బస్తీకి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## రామాయంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించింది.. కాంగ్రెస్ పార్టీయే**
**మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి**





**రామాయంపేట,ఫిబ్రవరి 08(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రామాయంపేట పట్టణ ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్యులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి లావణ్య నాగరాజు, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జులు దీపక్ జాన్,మైపాల్ రెడ్డి,నాగరాజు గుప్తా,మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి లు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించిందని,12 వార్డులకు గాను మూడు వార్డులను ఆర్యవైశ్యులకు కేటాయించడం గర్వకారణమని,12 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే విధంగా ఆర్యవైశ్యులు కృషి చేయాలని తెలిపారు.మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్,తోనే మున్సిపల్ పరిధిలోని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చాలా నష్టపోయామని,సిద్దిపేట గుంపు రామాయంపేట మున్సిపాలిటీకి పెద్ద దరిద్రమని,బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని వారు కోరారు.కులాల మధ్య చిచ్చు పెడుతూ ఒక పార్టీ నమ్మిన వారిని మోసం చేసే విధంగా మరో పార్టీ ఉన్నాయని, కుటుంబ సభ్యులకే న్యాయం చేయలేని అభ్యర్థులు రేపు ఓటర్లకు ఏం న్యాయం చేస్తారని వారన్నారు, కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులకు మెదక్ రామయంపేట మున్సిపాలిటీలో చైర్మన్ అభ్యర్థిగా,వైస్ చైర్మన్ పదవి మెదక్ మున్సిపాలిటీలో ఆర్యవైశ్యులకు కేటాయించిన ఘనత మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ ది అని వారు తెలిపారు.

## ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం మున్సిపల్ పరిధిలో ఓటరు కానీ వ్యక్తులు ఉండరాదు

**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**




**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా ఎన్నికల నిబంధనల ప్రకారం,ప్రచార గడువు ముగిసిన తర్వాత ఇతర ప్రాంతాలకు చెందిన రాజకీయ కార్యకర్తలు,మద్దతుదారులు, ప్రచారకులు మున్సిపల్ పరిధిని తక్షణమే విడిచి వెళ్లాలని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా కొనసాగితే,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి చేసే చర్యలు,డబ్బు మద్యం బహుమతులు పంపిణీ చేయడం వంటి అక్రమ కార్యకలాపాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు.ఈ తరహా చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న రౌడీ షీటర్లు,అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.ఎన్నికల నియమావళి ప్రకారం,ప్రచార గడువు ముగిసిన తర్వాత సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం పూర్తిగా నిషేధించబడిందని వాట్సాప్ ఫేస్‌బుక్ ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై కూడా నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు.ప్రజలు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికలు నిర్వహించడమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి,పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజలే మా బలం..మా బలగం.. ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**చేసిన సేవా కార్యక్రమాలే విజయాన్ని అందిస్తాయి..**
**17వ వార్డు బారాస అభ్యర్థి సంధ్యారాణి**





**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**ప్రజలే మా బలం..మా బలగం అని తాము చేసిన సేవా కార్యక్రమాలు,వారి దీవెనలే తమను గెలిపిస్తాయని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి 17వ వార్డు భారతీయ రాష్ట్ర సమితి అభ్యర్థి డా,, సంధ్యారాణి -రాజారమేష్ స్పష్టం చేశారు.ఆదివారం వార్డు పరిధిలోని పలు కాలనీలలో భారాస,సిపిఐ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కౌన్సిలర్ గా తనను ఆదరించి గెలిపిస్తే వార్డ్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్,బిజెపి,లకు ఓటు వేస్తే క్యాతన్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కుంటు పడుతుందని చెప్పారు.మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్,తోనే సాధ్యమని,అందుకు నిదర్శనం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే నేడు మున్సిపాలిటీలో దర్శనమిస్తున్నాయని వారు వివరించారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. వారి పాలనలో ఉద్యోగాల ఊసే లేదని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న నిరుద్యోగ భృతి,కల్యాణ లక్ష్మికి తులం బంగారం,పింఛన్ల పెంపు జాడే లేదని తెలిపారు.ఉన్నత చదువులు చదివి ప్రజలకు తన వంతుగా నిస్వార్థంగా సేవలు అందించేందుకు పోటీలో ఉన్నానని,తనను ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించి పట్టణంలోనే ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుతానని స్పష్టం చేశారు.వార్డులో మౌలిక వసతుల కల్పనలో బాగంగా గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. వార్డు పరిధిలో అర్హులైన వృద్ధులు,వితంతు, దివ్యాంగులకు పెన్షన్ లు మంజూరుకు కృషి చేస్తానన్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కృషి చేయడంతో పాటు ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానన్నారు.అంతే కాకుండా ఉన్నత చదువులు చదివిన తాను నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువుకు తన వంతు సహాయ సహకారాలు అందించి,ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దుతానని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను నిత్యం తెలుసుకుంటూ ఆపదలో ఉన్న వారికి ఎల్లవేళలా అన్ని రకాల సేవలు అందిస్తూ తనను నమ్మిన వారికి అండగా నిలుస్తానని, అవకాశమివ్వండి..అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని,వార్డ్ ప్రజలు తనను ఆదరించి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బారాస నాయకులు డాక్టర్ రాజా రమేష్,రామిడి కుమార్, పొన్నం హరీష్,బారాస,సిపిఐ నాయకులు, కార్యకర్తలు,మద్దతు దారులు,అభిమానులు,వార్డ్ ప్రజలు ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు..





**శివంపేట,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలోని సికిందలపూర్ గ్రామ శివారులోని దట్టమైన అడవి ప్రాంతంలో స్వయం భుగా వెలసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయశర్మ, పూజారి విద్యాకర్‌చారి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి కాకుండా హైదరాబాద్ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శశిధర్, జూనియర్ సహాయకులు నరసింహారెడ్డి, మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నరసింహ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## కల్లూరు మున్సిపాలిటీ పోరులో నువ్వా నేనా..

**అయోమయంలో అభ్యర్థులు.**
**పొంగులేటి ప్రసాద్ రెడ్డి,మట్టా దయానంద్,వార్డులు వారిగా పరిశీలన**



**కల్లూరు,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం 10,11 వార్డులలో పుల్లయ్య బంజర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి ఆ గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించడానికి,వార్డు వారీగా సమస్యలు అడిగి తెలుసుకుని అభ్యర్థులతో రహస్య మంత్రాలు నిర్వహించారు.రేపు జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచి కల్లూరు మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు భాను విజయ భాయ్,తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు,కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామశాఖ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తండాలను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది

## ఎల్లంపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం..

### మాజీమంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి





**మేడ్చల్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని సైదోనిగడ్డ తండా లో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి ఎమ్మెల్యే చామకుర మల్లారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా భారీ రోడ్డు షో నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ...తండాలను గ్రామ పంచాయతీలుగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే చెందుతుంది అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేద ప్రజలను ఆర్థికంగా నిలుదొక్కునేందుకు కెసిఆర్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని తెలిపారు. మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం రావాలంటే తప్పకుండా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు బిఆర్ఎస్ పార్టీకే మొగ్గు చూపుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలుపుతున్నారని అన్నారు. తప్పకుండా కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే తన సొంత నిధులతో వార్డులలో అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి,భాస్కర్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి,దయానంద్ యాదవ్,నవీన్ రెడ్డి,రఘుపతి రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై పోరాడుదామని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ నెల12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఆదివారం రాజేంద్రనగర్ లేబర్ అడ్డాలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను కార్మికులకు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె విజయవంతం చేయాలని,నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు పోరాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఏఐటియుసి,కార్మిక సంఘం నాయకులు జి.సత్యం సలీం సాబీర్ వాణిమునేశ్వరి దేవేందర్ శంకర్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆదరించండి





**ఇచ్చిన ప్రతి వాగ్దానం నిలబెట్టుకుంటా..**
**ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గజవాడ లావణ్య.**

**రామయంపేట,ఫిబ్రవరి08(సూర్యరేఖ)**ఒకసారి అవకాశం ఇచ్చి కౌన్సిలర్గా గెలిపిస్తే ప్రజాసేవ చేస్తానని ఒకటవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గజవాడ లావణ్య అన్నారు.ఆదివారం వార్డులో ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డులో మీ కుటుంబంలో ఆడబిడ్డ పుట్టిన 25000 ఫిక్స్ డిపాజిట్ చేస్తానని తెలిపారు.అలాగే ఆడపిల్లల పెళ్లిళ్లు అయితే పట్టుచీర ఇస్తామని,అనారోగ్యం లేదా ఇతర ఏ కారణాలతో ఆయన చనిపోయిన కుటుంబాలకు పదివేల ఆర్థిక సహాయంతో పాటు,50 కిలోల బియ్యం అందిస్తానని ఆమె అన్నారు.ఇది తాను సొంతంగా ఇవ్వడంతోపాటు ప్రభుత్వపరంగా వచ్చి ప్రతి లబ్ధి అందరికీ అందేలా కృషి చేస్తానన్నారు.మీ ఇంటి బిడ్డగా ఆదరించి గెలిపిస్తే నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆమె అన్నారు.ఓటర్లు ఒకసారి ఆలోచించి గెలిపించాలని ఆమె కోరారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కూలీలకు ఉపాధి..





**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి08(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల వేళలో సామాన్య ప్రజలకు ప్రచారంలో కూలి పని మాత్రం దొరుకుతుంది.కూలీ చేసే ప్రజలు ఇలాగే పని ఎక్కువకాలం ఉండాలని కోరుకుంటున్నారు. ఆడవారికి 400 నుండి 600 వరకు,మగవారికి 800 నుండి 1000 వరకు ఇచ్చి కూలీగా పార్టీల ప్రచారంలో వాడుకుంటున్నారు.కూలీలుగా చేసేవారు ఇలాగే ఎలక్షన్ ఉంటే బాగుంటుందని,మాకు పొట్ట గడుస్తాదని వారు వాపోయారు.ఇది ఇలా ఉండగా పట్టణాలలో ఓటర్లను మభ్య పెట్టేందుకు మందు, నగదు పంపిణీలో మగవారిని వాడుకుంటున్నారు. వారికి రోజు కూలి 1500 ఇచ్చి మద్యం నగదులో కౌన్సిలర్ అభ్యర్థులు వీరి ద్వారా మద్యం,నగదు, ఆడవారికి కూల్ డ్రింక్స్ కొన్ని వార్డులలో మటన్, చికెన్ పంపిణీ కార్యక్రమంలో వినియోగిస్తున్నారు.



# బరిలోకి దిగుతున్న 'సంక్రాంతి సోగ్గాళ్లు'

'సోగ్గాడే చిన్ని నాయనా' సీక్వెల్‌ను అధికారికంగా అన్నపూర్ణ స్టూడియో ప్రకటించింది. అయితే, పూర్తి క్లారిటీ కాకుండా ఒక పంచ్ డైలాగ్‌తో పోస్ట్ చేశారు. 2016 సంక్రాంతి కానుకగా విడుదలైన 'సోగ్గాడే చిన్ని నాయనా' భారీ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత 2022 సంక్రాంతికి సీక్వెల్‌గా బంగార్రాజు వచ్చాడు. అయితే, 2027 సంక్రాంతికి మరో సీక్వెల్ రానుందని తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ వెల్లడించింది. వాసివాడి తస్సాదియ్యా అంటూ.. 2027 జనవరి 15న సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తే పండగ ఇంకా కలర్ ఫుల్‌గా ఉంటాది కదా అని డేట్ మార్క్ చేసుకోమని పోస్ట్ చేశారు. దర్శకుడు కల్యాణ్‌కృష్ణ కురసాల 'సోగ్గాడే చిన్ని నాయనా' చిత్రంతో తొలి ప్రయత్నంలోనే అందరి దృష్టినీ ఆకర్షించి హిట్ కొట్టడమే కాకుండా బంగార్రాజు సీక్వెల్‌తో మెప్పించాడు. దీంతో ఇదే ఫ్రాంచైజీలో మరో సినిమా రానుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ చేసిన పోస్ట్‌తో ఒక క్లారిటీ ఇచ్చేసింది. కల్యాణ్‌కృష్ణ, నాగార్జున కలిసి పార్ట్-3 ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. త్వరలో మరిన్ని విషయాలు వెల్లడించే ఛాన్స్ ఉంది. రాబోయే సంక్రాంతికి సీనియర్ హీరోలు అందరూ పోటీలో ఉన్నారు. చిరంజీవి- బాబీ సినిమాతో పాటు బాలకృష్ణ- గోపీచంద్ మలినేని, వెంకటేశ్- అనిల్ రావిపూడి సినిమాలు రేసులో ఉన్న విషయం తెలిసిందే.

# భయపెడుతోన్న అమరావతికి ఆహ్వానం ట్రైలర్



ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రీత, శివ కంఠనేని ప్రధాన పాత్రలో వస్తోన్న హారర్ థ్రిల్లర్ మూవీ అమరావతికి ఆహ్వానం. ఈ సినిమాకు జీవీకే దర్శకత్వం వహించారు. ఈ మూవీని కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వరరావు నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా ఫిబ్రవరి 13న థియేటర్లలో సందడి చేయనుంది. అమరావతికి ఆహ్వానం ట్రైలర్ చూస్తుంటే హారర్ థ్రిల్లర్ మూవీగానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఏంట్రా ఈ ఊరు మనుషులే కనపడట్లేదు అనే డైలాగ్‌తో ప్రారంభమైంది. ఈ గ్రామంలో జరిగే మిస్టరీ నేపథ్యంలో ఈ సినిమా ఉండనుందని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. ట్రైలర్‌లో సీన్స్ ఆడియన్స్‌ను భయపెట్టేస్తున్నాయి. దెయ్యాల కాన్సెప్ట్‌తోనే ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు.

# స్టన్నింగ్ యాక్టింగ్‌తో సినిమాకే హైలెట్‌గా అర్జున్ మహి



ఇష్టంగా సినిమాతో హీరోగా డెబ్యూ ఇచ్చాడు అర్జున్ మహి. ఆ తర్వాత ఎంజాయ్, నువ్వు నేను ఒసేయ్ ఒరేయ్ సినిమాలు చేశాడు. తాజాగా బరాబర్ ప్రేమిస్తా చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చి తన యాక్టింగ్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు అర్జున్ మహి. చంద్రహాస్ హీరోగా వచ్చిన బరాబర్ ప్రేమిస్తా చిత్రంలో హీరోయిన్ సోదరుడి పాత్రలో నటించాడు. చంద్రహాస్, అర్జున్ మహి మధ్య వచ్చే సన్నివేశాలు.. ప్రత్యేకించి యాక్షన్ సన్నివేశాలు సినిమాకే హైలెట్‌గా నిలుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అర్జున్ మహి యాక్టింగ్‌కు ఓ వైపు ప్రేక్షకులు, మరోవైపు క్రిటిక్స్ నుంచి ప్రశంసలు అందుతున్నాయి. అర్జున్ మహి తన పాత్ర కోసం 15 కిలోలు కూడా పెరిగాడంటే ఎంత పట్టుదలగా పనిచేశాడో అర్థం చేసుకోవచ్చు. డెడికేటెడ్ యాక్టర్‌గా తనను తాను నిరూపించుకునే పనిలో ఉన్న అర్జున్ మహి ప్రస్తుతం లీడ్ యాక్టర్‌గా రెండు సినిమాలు ఒకే చేయగా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనున్నాయి. మొత్తానికి ఓ వైపు హీరోగా చేస్తూనే.. మరోవైపు పవర్ ఫుల్ కథలు దొరికితే చేసేందుకు రెడీ అంటూ చెప్పకనే చెబుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు.

# అతన్ని పడేయాలని ట్రై చేశాను.. కానీ...,: కంగనా రనౌత్



ధురంధర్ సినిమా ఓటీటీలోకి రావడంతో మరోసారి ట్రెండ్ అవుతోంది. అందులో నటించిన అక్షయ్ ఖన్నా మళ్లీ వైరల్ అవుతున్నాడు. ఈ సందర్భంగా అక్షయ్ ఖన్నాపై బాలీవుడ్ నటి కంగనా రనౌత్ గతంలో చేసిన వ్యాఖ్యలు ఓ వీడియో క్లిప్ అందర్నీ ఎట్రాక్ట్ చేస్తోంది. హీరోయిన్‌గా బాలీవుడ్‌లో టాప్ రేంజ్‌లో కొనసాగిన కంగనా.. బీజేపీలో చేరి హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి ఎంపీగా గెలిచిన విషయం తెలిసిందే. 'ధురంధర్' సినిమా చూసిన వారందరూ సోషల్‌మీడియాలో అతనిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ క్రమంలో కంగనా రనౌత్ పాత ఇంటర్వ్యూ క్లిప్ ఇప్పుడు వైరల్ అవుతుంది. ఈ క్లిప్ 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమానికి సంబంధించింది కావడం విశేషం. 2010లో విడుదలైన నో ప్రాబ్లమ్ మూవీ ప్రమోషన్ సమయంలో ఈ కార్యక్రమం జరిగింది. అందులో అనిల్ కపూర్, సంజయ్ దత్‌లతో పాటు అక్షయ్, కంగనా కూడా కలిసి నటించారు. ఈ వీడియోలో కరణ్ జోహార్ మాట్లాడుతూ ఎవరితోనైనా సరసాలాడటానికి ప్రయత్నించారా అని కంగనాను అడగడంతో ఆమె ఏమాత్రం సంకోచించకుండా.., "అవును అంటూ అక్షయ్ ఖన్నా(ూఅెంష్ఠుఎవ ఖష్ఠుఅఖు) పేరును చెప్పారు. 'నేను మొదట అక్షయ్‌తో మాట్లాడ్డానికి ప్రయత్నించాను. ఆ తర్వాత అతడ్ని నిజంగానే పడేయాలని ట్రై చేశాను. కానీ అతడు ఎప్పుడూ నాతో మాట్లాడలేదు. నాతోనే కాదు, అతడు ఎవరితోనూ పెద్దగా మాట్లాడడు.' స్వయంగా కంగనా రనౌత్ ఆ షోలో అక్షయ్ ఖన్నా గురించి చెప్పిన ఈ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ధురంధర్ సినిమాలో అక్షయ్ ఖన్నా పోషించిన రెహ్మాన్ డెకాయిత్ పాత్ర సూపర్ హిట్టయిన సంగతి తెలిసిందే. ఈ సినిమాతో రణ్‌బీర్ సింగ్‌కు ఎంత పేరొచ్చిందో, అక్షయ్ ఖన్నాకు కూడా అంతే పేరొచ్చింది. ఈ సినిమా పార్ట్-2 మార్చి 19న రిలీజ్ అవుతోంది.

# నాగ్...పంపిణీ రంగంలో తొలిస్టార్...ఆ హీరోలే స్ఫూర్తిగా...



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున మరో రంగంలోనూ సత్తా చాటనున్నారు. అగ్రస్థాయి నటుడుగా, చిన్నితెర పై టాప్ హోస్ట్‌గా, నిర్మాత, స్టూడియో అధినేత... వంటి బహుముఖ పాత్రలతో రాణిస్తున్న నాగ్... ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో సినిమా పంపిణీదారుగా కూడా కొత్త పాత్ర పోషించనున్నారు. పరిశ్రమ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఆయన సినీ పంపిణీ రంగంలోకి లాంఛనంగా అడుగుపెట్టారు, రాబోయే సంవత్సరాల్లో తన పంపిణీ సామ్రాజ్యాన్ని గణనీయంగా విస్తరించాలని యోచిస్తున్నారు.

**బాలీవుడ్ బాటలో...**

ప్రస్తుతం తెలుగు హీరోలలో ఎవరూ పంపిణీ రంగంలో లేని పరిస్థితుల్లో.. ఈ రంగంలోకి దిగిన తొలి తెలుగు హీరోగా నాగార్జున నిలవనున్నారు. బాలీవుడ్ లో చూస్తే రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్ పేరిట షారూఖ్‌ఖాన్, అమీర్‌ఖాన్, సల్మాన్‌ఖాన్, అజయ్ దేవగణ్, అక్షయ్ కుమార్, దక్షిణాది హీరోల్లో రాజ్ కమల్ ఫిలింమ్స్ ఇంటర్నేషనల్ పేరిట కమల్ హాసన్, మమ్ముట్టి, మోహన్‌లాల్...వంటివారు పంపిణీ రంగంలో ఉన్నారు. ఈ హీరోలు ముఖ్యంగా బాలీవుడ్ హీరోల స్ఫూర్తితోనే నాగార్జున ఈ నిర్ణయం తీసుకున్నారని అనుకోవచ్చు. తెరపై పాత్రల ఎంపిక విషయంలో మాత్రమే కాదు వాణిజ్య ప్రణాళికల విషయంలోనూ ఎప్పుడూ మిగిలిన వారికంటే ఓ అడుగు ముందే నాగ్ ఉంటారనేది గతంలో ఎన్నోమార్లు రుజువైన విషయం.

**తెలుగు రాష్ట్రాల్లో కార్యాలయాలు...**

అన్నపూర్ణ స్టూడియోస్ ఇప్పటికే హైదరాబాద్‌లో ఒక పంపిణీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది ఇప్పుడు విశాఖపట్నంలో కూడా కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది, ఇది రెండు తెలుగు రాష్ట్రాలలో పెద్ద ఎత్తున విస్తరణకు సంకేతంగా చెప్పుకోవచ్చు. దాదాపు 50 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న నిర్మాణ సంస్థ నాగార్జున స్వంతం. ఇప్పుడు ఆయన మరిన్ని సినిమాలను నిర్మించాలని మరోవైపు తన పంపిణీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని యోచిస్తున్నారని తెలుస్తోంది..ఆర్థికపుష్టి ఉన్న అగ్రహీరోల్లో ఒకరైన నాగార్జున డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి అడుగుపెట్టడం ప్రస్తుత అగ్రగామి పంపిణీదారులకు గట్టి పోటీ ఇవ్వడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,